మెషినరి
కాఫీ ఫ్యాక్టరీ, షాక్ ఫ్లిక్ మార్టు బిస్కట్లు, కవర్ల కట్టింగ్, మొదలైన వాటికి మేము మెషినరీ తయారు చేయుదుము మీకు కావలసినవాటికి వివరములను తెలుపండి
జాబులు ఇంగ్లీషులోనే వ్రాయవలెను
Record Engineering Works,
1st, Pathan Street Bombay 4

# ఆంధ్రపత్రిక

అమ్మకము
జపాన్ గైసు మిల్లులు (ధాన్యం మరలు) అమ్మకమునకు సిద్ధముగా నున్నవి
వివరములకు —
ప్రతిభ జనరల్ ట్రేడింగ్ కో,
ఏలూరు.

The Andhra Patrika, Madras. } Regd. No. M 1118 Vol 35 No 307 WEDNESDAY 9th FEBRUARY 1949 వెల ఒక అణా { Founder K. Nageswara Rao

# ప్రభుత్వంతో సంధి సంప్రతింపులకు చైనా కమ్యూనిస్టుల విముఖత

## ఇజ్రాయిల్ - ఈజిప్షియన్ సంధి సంప్రదింపులలో ప్రతిష్టంభన

రోడ్స్, ఫిబ్రవరి 7. ఇజ్రాయిల్ ఈజిప్షియన్ సంధి సంప్రదింపులు ఫలించునను ఆశ సన్నగిల్లినది. సంధి పరిహద్దుల నిర్ణయమునకు సంబంధించి కొన్ని స్థావరముల విషయములో ఉభయ పక్షములు మంకుపట్టు పట్టుటచే, సంప్రదింపులు సఫలమగుటకు అంతరాయము కల్గినట్లు తెలియుచున్నది. పాలస్తీనా మధ్యవర్తి రాల్ఫ్ బంచ్, ఈజిప్షియన్ ప్రతినిధి వర్గము సుకలుసుకొని, ఉభయ పక్షముల సైనికాధికారుల సమావేశము జరుగుటకు ఆటంకముగా నున్న విభేదములను తొలగించుటకు ప్రయత్నించెను.

ఉభయపక్షముల సేనాధికారుల సమావేశం ప్రారంభమైనట్లు తెలియగనే, ఇజ్రాయిల్-ఈజిప్షియన్ సంధిసంప్రదింపులు ఫలించుననే ఆశ పొడమునాసినది. కాని, గ్రీకు కాలమాన రాత్రి పాల్లు గంటలసేపు సమావేశమై చర్చించి, మరల సమావేశమునకు తేదీని నిర్ణయించుకొనవలసివచ్చినదనగనే, ఉభయ పక్షముల సేనాధికారులు నిష్క్రమించుటతో, యీ ఆశ అడుగంటినది. ఆరభ్యవహారము కొనసాగుతూ తెలిసిన ఇజ్రాయిల్ నిపుణుడు, నిలియాస్ సాసాకాల్ అలీక్ నుండి తిరిగి వచ్చెను. ఈయన కాల్ అలీక్‌కు వెళ్లి 15 రోజులైనది. పాలస్తీనా మధ్యవర్తి రాల్ఫ్ బంచ్, న్యాయశాస్త్ర నిపుణుడైన కాన్‌స్టాంటైన్, స్టాన్‌లీ కోలంబిమాస్కస్‌కు వెళ్లి అరబ్ పక్షపు ప్రధానితో రెండు గంటలసేపు సంభాషించెను. ఈజిప్టు ఇజ్రాయిల్ సంధి సంభాషణలలో పాల్గొనవలసినదిగా సిరియాకు ఆహ్వానము పంపుటలో గల ఉద్దేశమును, ఈయన సిరియా ప్రధానికి ఎరుకపరచెను.

## హఠాత్తుగా వైఖరిలో మార్పు: షాన్సీ రేడియో ప్రకటన

## కాంటన్‌లో డాక్టర్ సన్ ఫో మంత్రివర్గ ప్రథమ సమావేశం

హాంకాంగ్, ఫిబ్రవరి 8. చైనా ప్రభుత్వం, తమ తరఫున ఎవరిని ప్రతినిధులుగా పంపినప్పటికీ, వారితో సంధి సంప్రతింపులకు కమ్యూనిస్టులు సుముఖముగా లేరని, ఒక కమ్యూనిస్టు నాయకుడు చెప్పినట్లు షెన్సీ రేడియో ప్రకటించెను.

మావోత్సే నాయకత్వమున వచ్చే చైనా ప్రభుత్వ ప్రతినిధి వర్గముతో సంధి సంప్రతింపులు సాగించుటకు పీకింగ్‌లోని కమ్యూనిస్టు నాయకులు సిద్ధముగానున్నారని, షాంగ్, హెనాన్ కింగ్ నగరములనుండి వెలువడిన వార్తలలో యేమాత్రమూ సత్యములేదని షెన్సీ రేడియో ప్రకటించెను.

### పాకిస్థాన్, బర్మా సరిహద్దు మూసివేత

కలకత్తా, ఫిబ్రవరి 7. తూర్పు పాకిస్థాన్‌కు బర్మాకు మధ్య ఉన్న సరిహద్దును పాకిస్థాన్ ప్రభుత్వం మూసివేసినట్లు నేడిక్కడ తెలియవచ్చెను.

తూర్పు పాకిస్థాన్ సరిహద్దు దాటుకొని బర్మాలో ఉన్న అరకాన్ జిల్లా, చాలా కాలముగా కమ్యూనిస్టు ప్రభావితమైన తిరుగుబాటు చర్యలకు కేంద్రముగా నున్నది.

### కాంటన్‌లో మంత్రివర్గ సమావేశం

కాంటన్, ఫిబ్రవరి 7. చైనా ప్రభుత్వము కాంటన్‌కు మారిన ఎడ సున్ ఫో మంత్రివర్గము నేడు తమ మొట్టమొదటి సమావేశము జరుపుచుండగా యుద్ధములవల్ల ఏర్పడిన ఆర్థికసమస్యలకు ప్రాధాన్యతనివ్వ నిర్ణయించిరట. సమావేశమునకు ముగ్గురు తప్ప మంత్రులందరు హాజరయినారు. సభ 3 గంటలు జరిగెను. ప్రభుత్వము శాంతిభద్రతను, రాజకీయ సంస్కరణలకు కృషి చేయునని ప్రభుత్వ శాఖలకు తంతి ఇవ్వ తీర్మానము జరిగెను.

### సంధికి కమ్యూనిస్టుల సంసిద్ధత

నాన్కింగు, ఫిబ్రవరి 7. ప్రభుత్వపక్షమున సంధి సమాలోచనలు చేయుటకు తయారయిన అయిదుగురిలోనూ ఇరువురితో కమ్యూనిస్టులు సంధి సంప్రతింపులు జరుపు సంసిద్ధులై ఉన్నట్లు తెలియుచున్నది. వీరిలో ఒకరు పారిసే ఈయన చెనుక మాస్కోలో చైనా రాయబారిగా నుండెను. రెండవవారు జనరల్ చాంగ్ చీ చుంగ్, ఈయన కేంద్ర శాసనసభ సభ్యుడు.

ప్రస్తుతము కమ్యూనిస్టులు యాంగ్జీ నదిమీదుగా మరియొక చెప్పుకొట్టుటకు తమ బలములు కూర్చుకొనుచున్నారు.

కమ్యూనిస్టులపట్ల సున్ ఫో ప్రభుత్వ భావైఖరిపై అభిప్రాయభేదము లేర్పడి చీలికలు కలిగినవార్త విని నిరుత్సాహము చెందిన నాన్కింగ్, సాంఘై కర్మగులు, సంధికొరకు కమ్యూనిస్టు సంసిద్ధతను గురించినగానే అంతర్యుద్ధ మాగిపోవునని మరల ఆశించసాగిరి.

తన కాబినెటు పీకాభిప్రాయముపైనే ఉండి "గౌరవయోధ" మైన సంధికి సంసిద్ధముగానే ఉన్నదిగా నేడు కాంటనులో సున్ ఫో ప్రకటించెను.

## నేటి కాంగ్రెస్ రాష్ట్రాల సరిహద్దులతో భాషారాష్ట్రాల నిర్మాణం

విజయవాడ, ఫిబ్రవరి 7. ప్రస్తుతకాంగ్రెస్ రాష్ట్రములు ఎల్లలతోనే శాస్త్రీయపద్ధతిలో భాషారాష్ట్రములు ఏర్పాటుచేయవలెనను సూచన తమకు సమ్మతమేనని కర్ణాటకీకరణ మహాసమితి, కార్యదర్శి, భాషాప్రయుక్త రాష్ట్ర సమితి ఆంధ్రశాఖ కార్యదర్శి సుబ్బారావుగారికి జాబు వ్రాయుచు తెలిపెను. భా. ప్ర. రా. సం. ఆంధ్రశాఖవారి రిట్టేవల్ల ఈ మాదిరి సూచన చేరినసంగతి పాఠకులకు తెలిసినదే.

## రష్యా 'పానకంలో పుడక' విధానమే అట్లాంటిక్ ఒడంబడికకు హేతువైంది

### కామన్సుసభలో బ్రిటిష్ మంత్రి మెక్‌నిల్ ప్రకటన

### వాషింగ్టన్ చర్చలు ముగిసినతరువాతనే సోవియట్ క్రొత్తసూచనకు నార్వేసమాధానం

లండన్, ఫిబ్రవరి 7. అట్లాంటిక్ ఒడంబడికలో చేరవలసిందని సోవియట్ రష్యాను కూడా ఆహ్వానింపమని కామన్సుసభలో కార్మికపక్షములోని తీవ్రవాద వర్గమునకు చెందిన ఒక సభ్యుడు చేసిన ప్రతిపాదనను ప్రభుత్వమంత్రి డాక్టరు మెక్‌నీల్ తిరస్కరించెను.

సదస్సు భద్రతకుగాను జరిగిన ప్రయత్నాలు అన్నీ రష్యా అనుమతి లేకుండా తమవల్ల, అడ్డుపడ్డ అనే పద్ధతులవల్లనే నిష్ఫలమైనందువల్లనే ఈ అట్లాంటిక్ ఒడంబడిక అవసరమైనదనీ, అది ఫలించి వుంటే యీ ఒడంబడిక అవసరమే వుండేది కాదనీ మెక్‌నీల్ ప్రకటించెను.

ఈ అట్లాంటిక్ ఒడంబడిక సందర్భంలో సోవియట్ రష్యా ప్రతిపాదించిన అనితోధ ఒడంబడికపై వాస్తవ ప్రభుత్వపు ప్రస్తుతం ఏమీ కూడా ధనాత్మకమైనదనీ, వాషింగ్టన్‌నుండి వార్తలు విదేశాంగ మంత్రి తిరిగి వచ్చిన తర్వాత వాషింగ్టన్ సంప్రతింపులగతిని పరిశీలించిన మీదట వార్తలు రష్యానూచనకు బదులు వంపునని వార్తా వార్తాసంస్థ నేడు ప్రకటించింది.

వార్సే భద్రతకు ప్రమాదం వాటిల్లే పక్షంలో తప్ప ఇతర పరిస్థితుల్లో తన భూభాగంపై ఇతర కార్యాలకు వార్సే స్థావరాలు లివ్వరని తాను రష్యాకు స్పష్టం చేసినట్లు వార్సే విదేశాంగ మంత్రి డా॥ లాంగేడేవిక్ అచిసన్‌తో సంభాషించిన అనంతరం వాషింగ్టన్ పత్రికావిలేఖరులతో సంభాషిస్తూ బయలుదేరాడు. రష్యా మొదటినూచనకు క్రొత్త ప్రభుత్వము చిచ్చు యింపిన సమాధానము విస్పష్టముగ నున్నదనీ డా॥ లాంగ్ చెప్పెను. ఈయన అమెరికా విదేశాంగకార్యదర్శి డీన్ అచిసన్ తన నిన్న కలుసుకొని అర్థగంటసేపు సంభాషించెను. వాషింగ్టన్‌లో అట్లాంటిక్ ఒడంబడిక సంప్రతింపులు ఒక వారంరోజులు జరుగవచ్చునని అనుకుంటున్నారు.

బ్రిటన్‌లోని నార్వేరాయబారి ఇవాళ బ్రిటిష్ విదేశాంగమంత్రి బెవిన్‌ను కలుసుకొనెను. డెన్మార్కు రాయబారి రేపు బెవిన్‌ను కలుసుకొనును. స్వీడన్ రాయబారి గత గురువారమే బెవిన్‌తో సంప్రతింపులు జరిపెను. స్కాండినేవియా దేశాల రక్షణఒడంబడికకు బ్రిటన్ అమెరికాల సహాయ సహకారాలని సంపాదించేందుకు మరో ప్రయత్నం జరుగునని లండన్‌లోని స్కాండినేవియా దేశాల అధికారులు చెబుతున్నారు. స్కాండినేవియా దేశాల వ్యవహారము కాపాడడం అనేకవిధాల అవసరం అని డెన్మార్కు భావించుచున్నది. నార్వే స్వీడన్‌లకు సమాధానం పదర్పడానికి డెన్మార్కు తీవ్రంగా కృషి చేస్తున్నది.

### కార్మినల్ మిండ్‌స్జెంటికి యావజ్జీవ ఖైదు

బుడాపెస్టు, ఫిబ్రవరి 8. కార్మినల్ మిండ్‌స్జెంటికి యావజ్జీవ కారాగారశిక్ష విధింపబడెను.

### వెయ్యి పౌనులకు ఫిర్దౌసిగ్రంథవిక్రయం

లండన్, ఫిబ్రవరి 7. ప్రఖ్యాత పరిష్కర్త కవి ఫిర్దౌసి రచించిన 'షానామా' గ్రంథమును 1040 పౌనులకు లండన్‌లో విక్రయించబడెను. ఇది టైసిస్ 587 సిల్కు కాగితము మీద రకరకములైన రంగులతో విరచితమైన వ్రాతప్రతి.

## బర్మాలో 30 వేలమంది ప్రభుత్వోద్యోగులు సమ్మె

### నాయకుల అరెస్టు సమ్మెదారులకు ప్రభుత్వ హెచ్చరిక

### కరెన్ తిరుగుబాటుదార్లపై ఇన్సీన్ ప్రాంతంలో తీవ్రసైనికచర్య

రంగూన్, ఫిబ్రవరి 7. దాదాపు 30,000 మంది బర్మాప్రభుత్వోద్యోగులు సమ్మె ప్రారంభింపగా నగరములోని కీలకప్రదేశములందునూ, విదేశ రాయబారకార్యాలయములవద్దను ప్రభుత్వ సాయుధ రక్షణదళములను ఏర్పరచెను. సమ్మె దేశమంతట వ్యాపించినది. కరువుభత్యమును తగ్గించుటకు ప్రభుత్వము చేసిన నిర్ణయమునకు అసమ్మతిగా వీరు ఈసమ్మెను ప్రారంభించిరి.

రాజధానియందు ప్రభుత్వ కార్యాలయాలు నిర్మానుష్యంగా ఉన్నవి. పత్రికారులు నిరాటంకంగా తిరుగుతూ ఉన్నారు.

సమ్మెను ప్రోత్సహించిన నాయకులను ప్రభుత్వోద్యోగులసంఘ కార్యవర్గసభ్యులను పోలీసువారు ఇవాళ అరెస్టుచేసిరి. గురువారం మధ్యాహ్నంలోపుగా సమ్మెదారులు తిరిగివచ్చి పనిలో చేరాలనీ, అలా చేరనివారి నందరినీ బర్తరఫుచేసి ప్రభుత్వ భక్తిగలవారిని వారిస్థానాలకు నియమించడమౌతుందనీ హెచ్చరిస్తూ బర్మా ప్రభుత్వం ఈరాత్రి ఒక ప్రకటనచేసింది.

### ఇన్‌సీన్‌నుండి భారతీయుల రాక

ఇక్కడికి ఉత్తరంగా 11 మైళ్ళదూరములోఉన్న ఇన్‌సీన్‌నుండి వందలకొలది భారతీయులు తెల్లబెండాలు పుచ్చుకొని నేడిక్కడికి వచ్చారు. వీరి ఆస్తిపాస్తులన్నీ పూర్తిగా నాశనమై పోయినవి. ఇన్సీన్‌లో కరెన్ తిరుగుబాటుదారులకు ప్రభుత్వ సైనికులకు తీవ్రయుద్ధం జరుగుతూఉంది.

రంగూన్‌వచ్చిన ఈ భారతీయ శరణార్థులకు వసతులు కల్పించేందుకు బర్మా భారతీయ కాంగ్రెస్ ఒక ఉపసంఘమును నియమించింది. ఈ కార్యక్రమ నిర్వహణ కవసరమైన నిధిని వసూలు చేస్తున్నారు.

ఇన్సీన్‌లో చిక్కుపడిపోయిన 27 మంది బ్రిటిషువారిని గురించి తనకు ఏమీ తెలియలేదని ఇక్కడి బ్రిటిషు రాయబారి కార్యాలయంవారు ప్రకటించారు.

ఇన్సీన్ ప్రాంతంలోని కరెన్ తిరుగుబాటుదార్లపై బర్మా ప్రభుత్వం ఈరోజు తీవ్ర సైనికచర్యలను ప్రారంభించింది. ఈ చర్యల్లో విమానాలు కూడా పాల్గొన్నట్లు ప్రభుత్వ పక్షంవారు చెప్తున్నారు. ఉత్తర బర్మాలోని ప్రభుత్వ సైనికులు ఉన్న కరెన్ సైనికులందర్నీ అణచివేసినట్లు నేటి ప్రభుత్వ ప్రకటన తెలుపుచున్నది. రంగూన్ మాండలే రైలు మార్గంమీద న్యాన్‌గ్లాన్‌చిన్‌కు ఉత్తరంగా కరెన్లకూ ప్రభుత్వ పటాలాలకూ పంపుగాలు జరిగినట్లు వార్తలు వచ్చినవని తిరుగుబాటువారులు ఉత్తరంగా పారిపోయినట్లు తెలుస్తున్నది.

### చైనా నాయకుల సంప్రదింపులు

పాంఘే, ఫిబ్రవరి 8. చైనా అట్లింగి అధ్యక్షుడును జనరల్ లీట్సుంగ్ జెన్ నేటి ఉదయము తన స్వంత విమానములో పాంఘే వచ్చి వెంటనే పాంఘే సంధి రాయబారవర్గసభ్యులను డా॥ ఎన్ మున్నగు వారితో సంప్రదింపులు ప్రారంభించిరి. నగరములో ఆయన యెంతకాలం ముండునో యింకను తెలియలేదు.

### స్ఫోటకం, కలరాల వల్ల 134 మరణాలు

నెల్లూరు, ఫిబ్రవరి 7. ఇప్పటి 100 పైచిలుకు మందికి స్ఫోటకం సోకి 34 మంది చనిపోయిరి. 224 మందికి కలరా తగిలి 101 మంది మరణించిరి. కరెక్టరాఫీసు సమస్తాలూ ఇద్దరు, తాలూకా సప్లయి ఆఫీసరు చనిపోయిరి. ప్రజలు భీతావహము చెందియున్నారు. (స్వ. వి.)

### క్రికెటు చివరి టెస్టు

8 మధ్యాహ్నము 3 గంటకు భారతీయులు ఇట్టు రెండవ ఇన్నింగ్సులో 4 వికెట్లకు 280 పరుగులు చేసిరి. మోడి 86 పరుగులు చేసి, ఔట్ అయ్యెను. తొలిరోజు (97) మన్‌కాడ్ ఆడుచున్నారు.

## 'అగ్రరాజ్య ఐక్యతా సాధనకు రష్యాయే ముందడుగు వేయాలి'

### విదేశాంగమంత్రి బెవిన్ కృషిని వివరిస్తూ బ్రిటిష్ ప్రధాని అట్లీ ప్రకటన

లండన్, ఫిబ్రవరి 7. యూరపులోని తూర్పుభాగంవారు కొంచెం ముందడుగువేస్తే అంతర్జాతీయ వివాదాల పరిష్కారం ఎంతో సుకరం కాగలదని బ్రిటిష్ ప్రధాని క్లిమెంట్ అట్లీ నేడు కామన్సుసభలో ప్రకటించెను.

"అధ్యక్షుడు ట్రూమన్, మార్షల్ స్టాలిన్ ఇరువురు కలుసుకొనడానికి సుముఖులుగా ఉన్నారు గనుక అట్లీ సమావేశమును లండన్‌లో ఏర్పాటుచేయడానికి బ్రిటిష్ ప్రధాని ప్రయత్నిస్తాడా? కించిత్తుశక్తిని వినియోగించి, సుందుగా జోక్యంకల్గించుకుంటే పర్వతాలను సైతం కదల్చవచ్చును గదా?" అని కార్మికసభ్యుడు చాంబర్లైన్ ప్రశ్నించగా ప్రధాని అట్లీ ఈ విధంగా జవాబిచ్చారు. విదేశాంగమంత్రి బెవిన్ తన పర్యాయములు ముందుకు వచ్చారు. ఎప్పుడూ మనమే ముందుకు వచ్చి ప్రమేయంకల్గించుకోవాలని మీరెందుకు భావించాలో నాకు బోధపడడం లేదు. అవతలి పక్షంవారు కాస్త జోక్యం కల్గించుకుంటే, కొంచెం ముందుకువస్తే ఎంతైనా ఉపయోగంగా ఉంటుంది.

"అటు ట్రూమన్‌నుండి గాని ఇటు స్టాలిన్‌నుండి గాని అధికారపూర్వకంగా మనకేమీ సందేశమూ రాలేదు. అలాంటప్పుడు మనం కల్పించుకోవడ లో గల ప్రయోజనం ఏమీ ఉండదు."

స్థలం నిర్ణయంపై ఉభయులకూ ఏకాభిప్రాయం కుదరకపోవడంవల్ల ఉభయుల సమావేశం సాధ్యపడలేదు. కనుక అట్లీ సమావేశాన్ని లండన్‌లో ఏర్పాటుచేసి ఉభయులు అభ్యంతరాలు తీరిపోవునుగదా అని చాంబర్లైన్ అనగా తాపట్లు భావించడం లేదని అట్లీ ముక్తసరిగా సమాధానం చెప్పారు.

మరో ప్రశ్నకు సమాధానం చెప్తూ ప్రపంచశాంతికి చేయవలసినదంతా చేయగలమని తాని చాంబర్లైన్ భావించినదే ఉత్తమ మార్గమని తాను అంగీకరిస్తానని అట్లీ సమాధానమిచ్చారు.

జనరలిస్సిమో స్టాలిన్ ఇచ్చేలచేసిన ప్రతిపాదనలు కట్టి బూటకములనీ, అమాయక ప్రజలను మోసంచేయడానికే అవి ఉద్దేశింపబడినవనీ అమెరికా కార్మికసంఘం నేడ్ క్రకు ప్రకటనచేసింది.

### గన్నవరం విమానాశ్రయం

విజయవాడ, ఫిబ్రవరి 7. దక్కన్ ఎయిర్ వేస్ వారి డకోటా విమానమొకటి నేడు గన్నవరం విమానాశ్రయములో దిగెను. హైద్రాబాదు విజయవాడ విశాఖపట్నాల మధ్య ఈనెల 15 నుండి విమాన సర్వీసు నడుపు సందర్భమున పరీక్షార్థమీద నేడీ విమానము వచ్చెను. ఇందులో ఆ కంపెనీ జనరల్ మేనేజరు ఎ. ఎం. రెడ్డి, ట్రాఫిక్ మేనేజరు, స్కాన్‌డ్రిన్ కమాండరు బి. కె. రెడ్డి ఇంజనీరు సి. ఎ. గోదే వచ్చిరి. విజయవాడ పురప్రముఖులు పలువురు విమానాశ్రయమునకేగి వీరికి స్వాగతమిచ్చిరి. విమానాశ్రయాధికారి పి. ఎస్. బాలసుబ్రహ్మణ్యం వారికి పత్రికాప్రతినిధులను పరిచయముచేసెను. స్వాతంత్ర్యం రాగానే పత్రికాప్రతినిధులకు ఉచితమైన అవకాశ మివ్వెదమని వారనిరి. ఫలితానంతరం రెడ్డిప్రభృతులు విశాఖపట్నం వెళ్లిరి. (స్వ. వి.)

## హిందూ న్యాయశాస్త్ర సవరణ బిల్లు

### సెలెక్టుకమిటీ సూచించిన మార్పులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7. హిందూ న్యాయశాస్త్ర సవరణ బిల్లుపై సెలెక్టుకమిటీ తయారు చేసిననివేదిక నేడు భారత శాసనసభకు న్యాయశాఖామంత్రి అంబెద్కరుచే సమర్పింపబడెను. సెలక్టు కమిటీలోని 17 గురు సభ్యులలోనూ శ్రీమతి రేణుకారాయ్, అమ్ము స్వామినాథన్ మొదలైన 11 మంది తమ భిన్నాభిప్రాయములను కూడా నివేదికతో జతచేసి ఇచ్చిరి. నివేదిక, వివాహము, విడాకులు, దత్తత, ఆస్తి హక్కు, పోషణ బాధ్యత మొదలగు వివిధాంశముల మీదనూ మార్పులను సూచించినది. భారత శాసనసభ మొదట తయారుచేసిన బిల్లుకూ, తరువాత సవరించిన బిల్లుకూ మాటలలో తప్ప క్రియలో ఏమీ భేదం ఉండదని నివేదికలో విమర్శించబడినది.

### వివాహము, విడాకులు

మత విధ్యుక్త వివాహము, రిజిస్టరు వివాహము విడాకులు మొదలైన అంశములపై సెలక్టుకమిటీ తీసికింది సూచనలు చేసి, దీనిని బిల్లులో చేర్చవలెనని ప్రతిపాదించినది.

(1) మతాచారం జరిగే వివాహాలలో కర్మకాండలలో లోపం జరిగినంత మాత్రాన ఆ కారణంతో వాటిని రద్దుచేయకూడదు.

(2) వివాహము చేసుకుంటామని రిజిస్ట్రారుకు నోటీసు ఇచ్చిన నాడు నెలలలో వివాహము చేసుకోకపోతే మళ్ళీ కొత్త నోటీసు ఇవ్వవలెను.

(3) బిల్లులోని 7 వ క్లాజుకు విరుద్ధంగా ఉండటంవల్ల మత విధ్యుక్త వివాహం చెల్లకపోయినచో ఆ వివాహమును రిజిస్ట్రేషన్ ద్వారా క్రమపరచుకొనుటకు వీలు కలిగించవలెను.

(4) సాధారణ పరిస్థితులలో వివాహము

(2 వ పేజీ చూడుడు)

ప్రకటన
మేము సంతోషపూర్వముగ తెలియచరచున దేమనగా
శ్రీ ఏ. స్వామి గారు,
11 ఏ, అంఫర్‌సన్ స్ట్రీట్, మదరాసు 1
దీనిచు మా పేరొందిన బ్రాండు ప్రొడక్టులకు దక్షిణ యిండియాలోని హైదరాబాద్, మైసూరు తిరువాన్కూరు కొచ్చిన్ సంస్థానములు ఆంధ్రదేశభాగములు సహా మద్రాసు రాష్ట్రము కు తిటికి సోల్ ఏజంటుగా నియమింపబడియున్నారు
"హెర్మిస్" శాంపైన్ పౌడరు 500
"హెర్మిస్" " క్రిట్సు 500
"హెర్మిస్" ఫ్రుట్ ఎసెన్సులు—
ఆల్కాలిక్ అండ్ నాన్-ఆల్కాలిక్
"హెర్మిస్" నిరపాయమైన ఆహారపు రంగులు
హెర్మిస్ లిమిటెడ్
జూరిక్ (స్విట్జర్లాండ్)

## గంటల పంచాంగం

సర్వధారి సం॥ మాఘ శు॥ ఏకాదశి

1949 సం॥ ఫిబ్రవరి 9 బుధవారం

బు ఏకా రా 1 37 మృగ రా 8-16 కర్కి యం రా 4-28 ల 5-59 కు

శు॥ద్వాదశి ఫిబ్రవరి 10 గురువారం

గు॥ద్వాదశి రా 11-43 అర్ద్ర సా 7 21 కర్కి యం రా 6-30 కు

ఆంధ్రపత్రిక

సర్వధారి సం॥ మాఘ శు॥ ఏకాదశి

బుధవారం

## ప్రభుత్వ ప్రచారకశాఖ కర్తవ్యం

"పరిపాలనయందలి లోపములను పేర్కొనుటలోను, ప్రభుత్వమును విమర్శించుటలోను ప్రజలు నేడు తమశక్తి, సామర్థ్యములను వృథా చేయుచుండిరి" అని భారత ఉప ప్రధానమంత్రి సమాచారశాఖా మాత్యుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ మొన్నరాష్ట్ర సంస్థానప్రచారకమంత్రులసభలో చేసిన ప్రకటన నేటి యథార్థ పరిస్థితిని వెల్లడించినది ప్రజలు అట్టి విమర్శనా విధానమును అవలంబించుటకు, పరిపాలనయందలి లోపములు నెన్నుటె పనిగ పెట్టుకొనుటకు నేటి అధికారుల పద్ధతులు, ప్రభుత్వముల విధానము కొంతవరకు కారణమని అంగీకరింపవలసియుండును ప్రభుత్వవర్గములకు, ప్రజలకు మధ్య ఒక అగాధ మేర్పడుచున్నది దానిని నివారించుటకు బదులు ప్రభుత్వము ప్రజల సహాయనిరాకరణ విధానమును విమర్శించి, ఆయగాధమును విస్తరింప చేయుచుండిరి

ఉత్పత్తి తగ్గిపోయినందులకు పారిశ్రామికుల నిందించుటయు, కార్మికుల విమర్శించుటయు అధికారులకు అలవాటైనది ఏ వర్గ సహకారమును అభిలషించుచుండిరో ఆవర్గమును ఇట్టి నిందారోపణలవలన, విమర్శనవలన, తమకు దూరము చేసుకొనుచుండిరి కార్మికుల సమ్మెలను ఖండించుటేగాని, కార్మికుల స్థితిగతులను వృద్ధిచేయు విషయమున ప్రభుత్వము చేయవలసినంత చేయుట లేదని కార్మిక నాయకత్వము నిందించుచుండెను వాస్తవమునకు ప్రభుత్వము కార్మిక వర్గ క్షేమాభివృద్ధికి చేసినంతగ మరొక వర్గమునకు చేసియుండ లేదు

ఇట్లే రైతుల విషయములో కూడ ధాన్యము ధరలను పెంచిరి వ్యవసాయ పరికరముల, ఎరువుల ధరలను అదుపునం దుంచుటకు ప్రయత్నించిరి సస్యాభివృద్ధి కార్యక్రమమునను సరించి నూతులు త్రవ్వుటకు, తక్కువ వడ్డీపై, వడ్డి లేక ఋణముల నిచ్చిరి మంచి విత్తనము సప్లయి చేసిరి కాని రైతాంగమునం దున్నంత అసంతృప్తి మరొకవర్గమున లేదు

పారిశ్రామికుల విషయములోను ప్రభుత్వము పన్నుభారము తగ్గించుటకు, కీలక యంత్రములు లభింపచేయుటకు, పెట్టుబడిని వృద్ధి చేయుటకు, ఎన్నో సౌకర్యములను కల్గించినది చిన్న పరిశ్రమల అలక్ష్యముచేసి పెద్ద పరిశ్రమలకు రక్షణలు కల్గించెను కాని వారి సహాయ నిరాకరణము నానాటికి హెచ్చుచున్నది

ఈవిధముగ దేశము నందలి అన్ని వర్గములు ప్రభుత్వముతో సహకరించుటలేదు ప్రభుత్వ చర్యలపట్ల తమ అసంతృప్తి నీ విధముగ వెల్లడించుచుండిరి కాని ఇందువలన తుదకు నష్టపడువారు ప్రజలే ఈఅసంతృప్తి కార్యరూపమును దాల్చిన ప్రభుత్వమును నడుపుచున్న వ్యక్తులు మార్పు చెందవచ్చును వ్యక్తులు మారినందువలన రాగల ప్రయోజనము అత్యల్పము ప్రజ లీవిషయమును గ్రహించునట్లు చేయుట, వారి అసంతృప్తికి గల మూలకారణములను తొలగించుట ప్రభుత్వ ప్రచారశాఖ ప్రధాన కర్తవ్యము. ప్రజల అభిమతమును ప్రభుత్వమునకు తెలుపుట, ప్రభుత్వ సంకల్పములనేగాక, నిత్య వ్యవహారములను, నిర్మాణ కార్యక్రమమును ప్రజలకు తెలియజేయుట ఈప్రచారకశాఖ బాధ్యతయై యున్నది "ప్రజలతో సన్నిహిత సంబంధమును పెట్టుకొనుటేగాక, ప్రజా సహకారమును అర్థింపవలెను" అని భారతప్రధానమంత్రి ప్రభుత్వ కర్తవ్యమును ప్రచారకశాఖా మంత్రుల సభలో ప్రకటించెను ఆ కర్తవ్యనిర్వహణములో ప్రభుత్వమునకు తోడ్పడుటే ప్రచారకశాఖ లక్ష్యముగ నుండవలెను ఇప్పటి రాష్ట్ర సమాచారశాఖలు ఈ లక్ష్యమును సాధించుటకు తగినట్లుగ పునర్నిర్మాణము కావలసియున్నది ఆ పునర్నిర్మాణము సూక్ష్మ దృక్పథముతో జరుగవలసియుండును దేశీయపత్రికలకును, ప్రచారశాఖలకును సన్నిహిత సంబంధము ఉండుట అవసరము ప్రమాద సమయములందు తప్ప ప్రభుత్వము ఇప్పుడు పత్రికల సహకారమును పొంద నుద్యమించుటలేదు ప్రజా విశ్వాసమును పొందుటకు, ప్రజలకు తమ విధానముల బోధపరచుటకు ప్రభుత్వమునకు ఇంతకంటె ప్రయోజనమైన పరికరము ఉండదు

ప్రభుత్వమె పత్రికలను ప్రచురించుట ద్వారా ఈలక్ష్యము సిద్ధింపదు అధికార ప్రకటనలన్న ప్రజలలో ఇతః పూర్వముండిన అవిశ్వాస మింకను తొలగలేదు అట్లె రేడియోద్వారా జరుగు ప్రచారము కూడ ప్రజల విశ్వాసమును సంపాదించుటకు, ప్రభుత్వ యాజమాన్యము ఉన్నంతవరకు, ఉపయోగపడద ప్రస్తుతము రేడియోకేంద్రముల నిర్వహణ యందలి లోపములు ఇందుకు కారణము కావచ్చును గత బడ్జట్ సమావేశమునందు రేడియోశాఖ నిర్వహణ విధానమును, రేడియోశాఖపై యాజమాన్యము విషయమును ప్రభుత్వము విచారించునని ప్రధానమంత్రి ప్రకటించియుండెను బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషను పద్ధతిపై ఒక కార్పొరేషన్‌ను స్థాపించుటను గురించి ప్రభుత్వ మాలోచించునని తెలిపిరి ఇంతవరకు ఏ మియు జరిగియుండలేదు

ప్రజాభిప్రాయం దేర్పడిన నిస్పృహ, అసంతృప్తి వీటిని తొలగించు టె ప్రభుత్వ ప్రచారకశాఖ వెంటనే సాధింపవలసిన పనులు అందుకు ప్రచారశాఖలు దోహదము చేయవచ్చునేగాని, ఆ పనిని నిర్వహింప జాలవు అర్థాధికారసంస్థలే పనిని తృప్తికరముగ నిర్వహింపగలవు

## రక్షణ సుంకముల చట్ట సవరణకు శాసనసభామోదం

న్యూఢిల్లీ, ఫిబ్రరి 8 1948 రక్షణ సుంకముల చట్టమును సవరించుటకై వాణిజ్యశాఖామంత్రి నియోగి ప్రతిపాదించిన బిల్లును, అధికి వేశ శాసనసభ నేడు ఆమోదించెను

## నైరుతి ఆఫ్రికాకు ప్రాతినిధ్యం

### దక్షిణాఫ్రికా పార్లమెంటులో ప్రధాని మలాన్ ప్రతిపాదన

బిల్లును వాయిదా వేయమని రెవరెండ్ స్కాట్ సలహా

కేప్‌టవున్, ఫిబ్రవరి 7 నేడు దక్షిణాఫ్రికా పార్లమెంటులో ప్రధాని మలాన్ నైరుతి ఆఫ్రికా వ్యవహార (సవరణ) బిల్లు ప్రవేశపెట్టెను ఈ బిల్లు నైరుతి ఆఫ్రికా శాసనములకు పదిమంది ప్రతినిధుల నిచ్చుచున్నది. ఇందులో ఆరుగురు శాసనసభలో నుండురు వీరు ఎన్నుకొన బడుదురు మిగిలిన ఇద్దరు సెనేటులో నుందురు, ఇందులో ఇరువురు ఎన్నుకొన బడుదురు, మరి ఇరువురు నామినేటు చేయబడుదురు ఈ విధముగా నామినేటు చేయబడిన వారిలో, ఒక్కడు మాత్రమే నైరుతి ఆఫ్రికాలోని శ్వేతేతరుల ప్రతినిధి! ఇతనికి నైరుతి ఆఫ్రికాలోని శ్వేతేతరుల సబలైన అవసరములను గురించి తెలిసి యుండు అర్హత ఉండవలెనట ఈ బిల్లు నైరుతి ఆఫ్రికాకు ఇట్టి ప్రాతినిధ్య మిచ్చుటయేకాక, నైరుతీ ఆఫ్రికా శాసనసభ యొక్క నిబంధనావళిని విస్తృత మొనరించుచున్నదట.

ఈ బిల్లు ప్రకారము యూనియను తన్నుల విధానము నైరుతీ ఆఫ్రికాకు వర్తించదు కనక యూనియను పన్నులకు సంబంధించిన చర్చలలో గాని, వోటింగులో గాని నైరుతి ఆఫ్రికా ప్రతినిధులు పాల్గొనరు మిగిలిన అన్ని విషయములలోను వారికి ఇతర పార్లమెంటు సభ్యులతో సమానహక్కు లుండును యూనియనుకు నైరుతి ఆఫ్రికాపై గల సంపూర్ణ పరిపాలనాధికారములకు బిల్లులో ఎట్టి అవాంతరములును లేవు

నైరుతి ఆఫ్రికాలోని సేమనలిస్టు, యునైటెడు రాజకీయపక్షములు బిల్లు ముసాయిదాపైనను, కొన్ని సవరణలపైనను పూర్తిగా ఏకీభవించెనట

నైరుతి ఆఫ్రికా ఐక్యరాజ్య ధర్మకర్తృత్వము కిందకు మార్చబడవలెనని సర్వప్రతినిధి సభవారు మూడవసారి గత నవంబరు 23-న తీర్మానము చేసినప్పుడు 48 గురు సభ్యులకుకూలముగను, ఒకరు ప్రతికూలముగన, అయిదుగురు తటస్థముగను ఉండిరి

## బిల్లుపై రివరెండుస్కాట్ విమర్శ

లండను, ఫిబ్రవరి 7 నైరుతి ఆఫ్రికాలోని 80 వేల హిరీరో జాతివారి తరఫున బ్రిటనులో రాయబారిగానూ, ఐక్యరాజ్యసమితిలో ప్రతినిధిగానూ ఉన్న రివరెండు మైకేల్ స్కాట్, ఈ బిల్లును వాయిదా వేయమని ఆ ప్రధాని మలానుకు విజ్ఞాపనచేసెను నైరుతి ఆఫ్రికాలో పదవసంతుగల శ్వేతజాతులవారికి మలాన్ బిల్లుద్వారా ఆ శాసనసభలో 6 ప్రతినిధి స్థానములు లభించునియు, ఆఫ్రికావాసులకు ఒక్కస్థానముకూడ లభించదనియు నైరుతి ఆఫ్రికా శాసనసభ (సెనేటు) లో ఆఫ్రికావాసులతరఫున ఒక తెల్లవానిని నామినేటు చేయుదుగనియు, ఆఫ్రికావాసులు బ్రిటనుతో మొరపెట్టుకొనుచున్నారనియు, నానారాజ్య సమితిక్రింద వారికుండిన ఫిర్యాదుహక్కులకూడ నేడు లేన్లు కనుపించు చున్నదనియు, నైరుతి ఆఫ్రికాను ధర్మకర్తృత్వముకింద నుంచరాదని ప్రపంచరాజ్య సమితివారు చేసిన మూడు తీర్మానములను దక్షిణాఫ్రికా తృణీకరించుటవలన ఈపరిస్థితి విదితమగుచున్నదనియు రివరెండ్ స్కాట్ బ్రిటిషు ప్రధాని అట్లీకి వ్రాసెను

## దక్షిణాఫ్రికా శ్వేతేతరుల సమైక్యతకు మొదటిమెట్టు

డర్బాను, ఫిబ్రవరి 7 ఇరవల ఆఫ్రికనులకును భారతీయులకును మధ్య జరిగి, 120 మందికిపైగా ప్రాణులను బలిగొన్న జాతి సంఘర్షణల అంతరార్థమును చర్చించుటకు భారతీయ కాంగ్రెసు, ఆఫ్రికను జాతీయ కాంగ్రెసులు ఒక మహాసభ జరిపెను ఈ సభకు దక్షిణాఫ్రికా అన్ని ప్రాంతముల నుండియు భారతీయులును, ఆఫ్రికనులును వచ్చిరి

"జాతి సామ్యము చెలరేగుటకు పన్నిహిత కారణము లెట్టివైనను, దీని మూలకారణములు దేశములోని రాజకీయ, ఆర్థిక, సాంఘిక వ్యవస్థలో భిన్నవర్గము వారి పట్ల చూపబడుచున్న భిన్నవైఖరియు, ఉన్నతవర్గములు ప్రబోధించుచున్న జాతి విద్వేషమును మాత్రమే ఇటీవల జరిగిన జాతి సంఘర్షణలు ఇటువంటి విధానమువలన జనించినవి కావున, ఈ కృత్రిమ సాంఘిక వ్యవస్థను నిర్మించి, రక్షించుచున్నవారే ఆ సంఘర్షణలకు బాధ్యులు" అను తీర్మానము మహాసభలో ఏకగ్రీవముగా ఆమోదింపబడెను ఈ విధముగా ఈ సభ దక్షిణాఫ్రికాలోని శ్వేతేతరజాతులను సమైక్యతకు మొదటిమెట్టుగా పరిణమించినది

మహాసభలో పాల్గొన్న వర్గములమధ్య సామరస్యము పెంపొందించుటకు గాను సమిష్టి సంఘములు నెలకొల్పుటకు తీర్మానము జరిగెను పరస్పర రాజకీయ, ఆర్థిక, సాంఘికాభివృద్ధి క్షేమములకొరకున్నూ, జాతీయ స్వాతంత్ర్యముకొరకున్నూ ఈ సంఘములు పోరాడవలెనని తీర్మానించబడెను

కల్లోలములపై విచారణ జరుపుటకు ప్రభుత్వము ఏర్పరచిన సంఘమువారికి ఆఫ్రికను, భారతీయ వర్గములపై నివేదించుటకు ఒక సమిష్టిసంఘము నియమించుటకు సభవారు ఏకగ్రీవముగా ఆమోదించిరి ప్రభుత్వమువారు నియమించినసంఘమున భారతీయులుగాని ఆఫ్రికనులుగాని లేకపోవుట శోచనీయమని భావించుచు, ఈ విషయము ప్రధానికి తెలియజేసి ఈ లోపము సవరించవలెనని కోరవలసినదిగా ఆఫ్రికను జాతీయ కాంగ్రెసు అధ్యక్షుని సభవారు కోరిరి

అల్లరులలో దెబ్బతిన్నవారికి సానుభూతి తెలుపు తీర్మానము ఏకగ్రీవముగా ఆమోదించబడెను

భారత కాంగ్రెసు అధ్యక్షుడు, కార్యదర్శి మహాసభలో పాల్గొనిరి

## స్టర్లింగ్ బాకీ ఒడంబడిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 క్రిందటి సంవత్సరం, బ్రిటిషు ప్రభుత్వము, భారత ప్రభుత్వముకు డబ్బు కొనిన, స్టర్లింగ్ బాకీ పరిష్కారపు టాడంబడిక ఎట్లు అమలు జరుగుచున్నది, పరిశీలించు నిమిత్తమై, భారత ప్రభుత్వ ప్రతినిధులకు, బ్రిటిషు ప్రతినిధులకు, నేడు ఢిల్లీలో సంభాషణలు ప్రారంభమైనవి ఈసంభాషణలలో పాల్గొన్న భారతీ ప్రతినిధివర్గమునకు, భారత ప్రభుత్వ ఆర్థిక శాఖాసహాయ కార్యదర్శియైన అంబెగోకాన్ నాయకత్వమువహించెను ఆర్థిక, ఆహార, వాణిజ్య, పారిశ్రామిక, పర రాష్ట్ర పబ్లిక్ వర్క్సు ప్రతినిధులుగూడా యీసంభాషణలలో పాల్గొనారి బ్రిటిషు ప్రతినిధివర్గమునకు, ఎ టి కె గ్రాంట్ నాయకుడు. ఈసంభాషణలు ఒక వారం తోజలపాటు సాగవచ్చు

## శిశు, జననివారణము

### Xవర్నరు సతి ప్రారంభము

మదరాసు, ఫిబ్రవరి 7 మదరాసు ప్రసూతివైద్యశాలలో 1948 సంవత్సరములో 7001 వ శిశువు జన్మించిన సందర్భమున శిశు, జననివారణము ఇవ్వాళ పాయంత్రము ప్రారంభమైనది

ప్రారంభోత్సవమును గవర్నరు సతి భావనగర్ మహారాణీగారు చేసిరి యీ సందర్భమున మాట్లాడుచు వీరసాదలకు ఉపయోగముగనున్న ఎగ్మూరు ఆస్పత్రిలో ఇంకా అవకాశము వృద్ధిచేయుటకు విరివిగ విరాళము లాసగి తోడ్పడవలెనని భావనగర్ మహారాణీగారు విజ్ఞప్తి చేసిరి

7001 వ మాతా శిశువులుకూడా సభలో పాల్గొనిరి కమిటీ తరఫున మహారాణీ వారు శిశువుకు బహుమతులు బహూకరించిరి

కమిటీ కార్యదర్శిని శ్రీమతి చరియన్ 1948 సం॥ములో ఈ ఆస్పత్రిలో శిశుజననము ప్రపంచములో మరెచ్చట లేనంత వృద్ధి అయినది అని సభికులను ఆహ్వానిస్తూ చెప్పిరి

డా॥ ఎ లక్ష్మణస్వామిమొదలియారు, మేయరు యస్ రామస్వామినాయుడు, శ్రీ యం యస్ క్లబ్ వాలాగార్లు కూడా మాట్లాడిరి

ఆస్పత్రి సూపరింటెండెంటు డా॥ ఆర్ కె కె తంపన్ అభినందనలు తెలిపి

## గవర్నర్, జనరల్ మదరాసు రాక

మదరాసు, ఫిబ్రవరి 8 శ్రీ సి రాజగోపాలాచారిగారు, ఇండియా గవర్నర్ జనరల్ ఢిల్లీనుండి స్పెషలు "డకోటా" విమానంలో నిన్న సాయంకాలం 5-45 గం మీనంబాకం విమానాశ్రయంలోదిగిరి మదరాసుగవర్నరు, వారి విలిటరీకార్యదర్శి మేజరు సి ఇ రెడ్డి, చంగల్పట్టు జిల్లా అధికారులు వారికి స్వాగతమిచ్చిరి రాజాజీపాలాచారివెంట వారికుమార్తెనామగిరి, ప్రయివేటు సెక్రటరీ ఎస్ కృష్ణమూర్తి, మిలిటరి సెక్రటరీ కర్నల్ బి బి ఛాటర్జీ వచ్చియుండిరి వారి కుమారుడు సి ఎస్ కృష్ణస్వామి, నల్లురు మనుమలు కూడ విమానాశ్రయంద్ద వారికి స్వాగతమిచ్చిరి గవర్నరుతో కలసి గిండీ ప్రభుత్వమందిరమునకు వెడలిపోయిరి

గవర్నరు జనరలు నేడు సాయంకాలం రాజాలసియుండెను కానినిన్నటి కేవచ్చిరి అధికారం అధికారహస్యంగా నంచబడెను అంజికపాలో వారి అన్నగారు రివ తేది దనిపోయిరి నిన్నరాగానే రాజాజీ వారి ఇంటికి ముంగువల్లి అన్నగారి కుటుంబాన్ని పరామర్శించి వచ్చిరి వీరు తూతుకుడి పోయివచ్చినాక, యింకొకరోజుమదరాసులోనుండి 11 వ తేది ఉదయం విమానంలో వెడలిపోవుదురు

## డచ్చి అధికారులతో కోక్రాన్ సంప్రతింపులు

### నెదర్లాండ్స్ మంత్రివర్గ అత్యవసర సమావేశం

హేగ్, ఫిబ్రవరి 7 మూడు సంవత్సరములుగా ఇండోనీషియా రిపబ్లికుతో తమ పండితుడున్న తగాదా అంతమొందించుటకు నేడు డచ్చి కాబినెటువారు ప్రత్యేక సమావేశము జరిపిరట వీరుచేయు నిర్ణయములు నేటిరాత్రికి ఐక్యరాజ్య సామర్థ్య సంఘములో అమెరికా ప్రతినిధి అయిన మెరిల్ కోక్రానకు తెలియజేయబడునట కోక్రాన్ డచ్చి అధికారులతో సంప్రతింపుటకు ప్రస్తుతము హేగ్ చేరియున్నాడు. ఈయనచేయు సంప్రతింపులు చాలా గోప్యముగా ఉంచబడుచున్నవి

కోక్రాన్ నిన్న బ్రసెల్స్ మండి ఇక్కడికి వచ్చి విక్టరాంగ మంత్రి అయిన డాస్టికరుతో మాట్లాడెను నేటి సాయంకాలము భోజనములద్ద ప్రధాని డ్రీస్‌మా, తదితర మంత్రులను కలిసికొనవున్నాడు కోక్రాన్ ప్రభుత్వవర్గము తో జరుపు సంభాషణలకు ఇక్కడికి రాజకీయ పేత్రులుఅధికమైనప్రాముఖ్యమిచ్చుచున్నారు

వారము రోజులుగా డచ్చి కాబినెటు రోజూ కలసికొనుచున్నది భద్రతా మండలివారు ఇండోనీషియాపై చేసిన తీర్మానములో కొన్ని అంశములు తమకెంతో మాత్రము సమ్మతములు కానియు, తమకు సమ్మతమైన అంశములను సాధ్యమైనంత త్వరలో అమలు జరుపవలెననియు డచ్చిమంత్రివర్గమువారనుకొనుచున్నారట

ఇండోనీషియాలో సంఘర్షణలు వెంటనే అంతమొందవలెననియు రిపబ్లికను నాయకులు వదలిపెట్టబడి, వారి అధికారములో కొంతభాగము వారికివ్వబడవలెననియు భద్రతా మండలి తీర్మానించియుండెను

## యుద్ధగతి

బటేవియా, ఫిబ్రవరి 7 ఇండోనీషియాలోని రిపబ్లికను సేనలపై విస్తృతమైన యుద్ధ చర్యలు గైకొనబడుచున్నవనియు, గత వారము తూర్పు, పశ్చిమ జావాప్రాంతములనుండియు, ఉత్తర మధ్య సుమత్రా ప్రాంతములనుండియు "మురాలు" చెదరగొట్టబడి అధికముగా నష్టపడెననియు, మధ్యజావాలో 150 మంది "ముజాదాద్లు" చంపబడిరనియు, గత వారము తోజలలో 28 గురు డచ్చి సైనికులు మాత్రమే చచ్చిరనియు డచ్చిసైనికశాఖ ప్రకటించెను

## సింధురాష్ట్రంలోగూడా 92 సెక్షన్ పరిపాలన?

కరాచి, ఫిబ్రవరి 8 పడమటి పంజాబులోవలె సింధు రాష్ట్రములోకూడా 92 (ఎ) సెక్షన్ పరిపాలనను అమలుజరుపుటకు పాకిస్థాన్ ప్రభుత్వం యోచించుచున్నట్లు రూఢిగా తెలియుచున్నది సింధు శాసనసభలోని ముస్లింలీగ్ పార్టీ ప్రముఖుల పరిస్థితి అయోమయముగా నుండుట, స్పష్టమైన మెజారిటీలో సింధు ముస్లింలీగ్ లెజిస్లేచర్ పార్టీ వాయకుని ఎన్నుకొనస్థితిలో లేకుండుట యిందుకు కారణములని తెలియుచున్నది

సింధులో 92 (ఎ) సెక్షన్ పరిపాలనను అమలుజరుపుట తప్పించు నెడల, ఇప్పుడున్న ఎసెంబ్లీ సభ్యులలో ఎవరిని తన సహాయకులుగా గవర్నరునియమించుకొనుట అసంభవమనికూడా తెలియుచున్నది

## పాన్సి రేడియో ప్రకటన

(1-వ పేజీ తరువాయి)

చున్నట్లు సుప్రీం అనేకమంది కాంగ్రెస సభ్యులకు తంతిపంపెనట

## చైనాకు చాంగ్‌కైషేక్ ద్రోహం

టేనట్సిన్, ఫిబ్రవరి 7 చైనాకును అమెరికాకును 1946 లో జరిగిన ఒడంబడిక మూలముగా చైనా కమ్యూనిస్టులలో అమెరికాపై విద్వేషము ఏర్పడెనని ఆరోపించుచు, టేనట్సిన్ నుండి చైనాభాషలో వెలువడు ఏకైకపత్రికఇట్లు వ్రాసెను

"ఆర్థికసైనిక సహాయముకొరకు చైనా ప్రాదేశిక హక్కులను చాంగ్‌కైషేక్ అమెరికాకు అమ్మివేసెను 1946 ఒడంబడిక మూలమున అమెరికాకు షాంఘై, నాన్కింగ్, సింగ్ తావ్, టేనట్సిన్‌లలో సైనిక స్థావరములను, తీరమునంగును నదులలోగూడ పడవలునడుపుటకు మరెవరికిలేని ప్రత్యేకాధికారములను లభించెను ఫోర్మోసా, హైనాన్‌దీవులు అమ్ముకుపోయెను నాన్కింగులోని ఎగ్జిక్యూటివ్ యువాన్ (చైనాప్రభుత్వములో ఒక సమున్నతశాఖ) వారు, అమెరికాకు పోయుకుముచేసి, తను అంతరంగ, విదేశాంగ పరిస్థితులను వాషింగ్టనులోని లెఫ్టినెంటు జనరలు విషియరుకు నివేదించుకొని ఆయన ఆజ్ఞకొరకు ఎదురుచూడవలసి వచ్చెను జవరలు మ కార్థరుతో చేసికొనిన మరియొక ఒడంబడిక మూలముగా, జపానువారి చేపలపడవలు చైనాతీరములలో తిరుగుట ఆరంభించి, జపానువారి ఆక్రమణచైనాలోకిరిగి ఆరంభమయ్యెను"

## మంగ్రోలు వనవాదర్ సంస్థానముల ఆస్తుల వినియోగము

### భారత శాసనసభలో సర్దార్ పటేలుగారి బిల్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 మంగ్రోలు, మనవాదర్ సంస్థానముల ఆస్తివినియోగమునకు సంబంధించిన బిల్లును విచారణలోనికి తీసికొనవలెనని భారతశాసనసభలో నేడు సర్దార్ పటేలుగారు ప్రతిపాదించిరి మంగ్రోలు పరిపాలనమును 1947 సం॥ అక్టోబరు 21 తేదీనను, మనవాదర్ పరిపాలనమును 1947 సం॥ నవంబరు 1 తేదీనను ఇండియా ప్రభుత్వమువారు స్వీకరించిరని ఆయన చెప్పెను ఈ రెండు సంస్థానముల పరిపాలనమును ఇండియా ప్రభుత్వమువారు స్వీకరించు సమయమువరకు జరిగిన పరివర్తనలను సర్దార్ పటేలు వివరించి ఈ రెండు సంస్థానములకు ప్రభుత్వ హామీపత్రముల రూపమునను స్టాకులు, పారిశ్రామిక వాటాలు మున్నగువాని రూపమునను ఆస్తులు కలవని, ఈ ఆస్తులను ఈ సంస్థానముల క్షేమమునకై వినియోగించవచ్చునని ఇండియా ప్రభుత్వమువారు తలుచుటచేత 1948 సం॥ ఆగస్టు 15 న ఒక ఆర్డినెన్సు జారీ చేసిరని, ఈ ఆర్డినెన్సు ఫిబ్రవరి 15 న అంతము కానుండుటచే ఈ బిల్లు ప్రతిపాదింపబడెనని చెప్పిరి

మౌలానా హజ్రత్ మోహనీగారు ప్రతిపాదనమును తీవ్రముగా ప్రతిఘటించుచు ఈ బిల్లు మంగ్రోల్, మనవాదర్ సంస్థాన పౌరుల స్వంత ఆస్తులను అక్రమముగా వశపరుచుకొనునట్టి దనికి బలం తము చేసియు, లంచము లిచ్చియు ఈ రెండు సంస్థానములు భారత యూనియనులో చేరునట్లు చేసిరని చెప్పిరి

సర్దార్ పటేలు ఆక్షేపించగా మౌలానా గారు తన మాటలను ఉపసంహరించుకొనిరి

స్వంత ఆస్తులను వశపరుచుకొను విధానమును మౌలానాగారు తీవ్రముగా విరసించి భారత దేశములో మధ్య యుగముల నాటి మాన్యముల పద్ధతిని నిజముగా రద్దుచేయుటయే ఇండియా ప్రభుత్వోద్దేశ్యమైన యెడల భారతదేశములో వారు పోలీస్టు రిపబ్లికను వ్యవస్థ నిర్మింప బూనుకొనవలెననిరి

శ్రీ విశ్వనాథదాస్‌గారును, ఆర్ కే సిద్ధ్వాగారును మౌలానా హజ్రత్ మోహనీగారి విమర్శకు సమాధాన మొసంగిరి ఇండియా ప్రభుత్వ వైఖరిని సమర్థించిరి ఈ రెండు సంస్థానముల పరిపాలకులు తమ యిష్టానుసారము భారతదేశములో చేరిరని, అటుతరువాత పాకిస్థాను ప్రోత్సాహముపై వారు తమ కలయికను ఉపసంహరించుకొనిరనిరి మౌలానాగారు బుద్ధిపూర్వకముగా చిలిపి ప్రకటనలు చేయుచున్నారనిరి శ్రీ నారాయణ్ వ్యాస్‌గారుగూడ మౌలానాగారి ఉపన్యాసమును తీవ్రముగా విమర్శించి ఈ ఆస్తులను ఇండియా ప్రభుత్వము జప్తుచేసికొనుటలేదని, వానిని సంస్థాన క్షేమమునకై వినియోగించుటకుతమ క్రిందికి తీసికొనుచుండిరనిరి

## సర్దార్ పటేలు సమాధానం

వాద వివాదములకు అవకాశమొసంగని ప్రస్తుత బిల్లువిచారణ సందర్భమున అవసరములను, అసందర్భములును వగు సమస్యలు లేవదీయబడినవని చర్చకు సమాధాన మొసంగుచు సర్దారు పటేలుగారు చెప్పిరి పక్షపాతముతో కూడినవాడై మౌలానా హజ్రత్ మోహనీగారు అసందర్భములకు ప్రకటనలుచేయుట కిది మొదటి తడవకాదనిరి సభలో అనుభవించుచుండిన సౌకర్యములను మౌలానాగారు దుర్వినియోగ పరుచుచుండిరనిరి ఈ ఆస్తులను ఇండియా ప్రభుత్వమువారు తమ స్వంత ఉపయోగముకై ఎవరును కొనుచుండిరని మౌలానాగారు తలచిరని చెప్పుచు ఈ ఆస్తులను దుర్వినియోగము చేసినను, దుర్వినియోగము చేయనిచ్చినను భారత ఇండియా ప్రభుత్వముపై యుండునని, కనుక తాను ప్రజలక్షేమమును రక్షింపక తప్పదని చెప్పిరి ఇంతవరకు తాను నేమి చేసినను, సంస్థాన పౌరుల, ప్రజల సమ్మతితోనే చేసియుండెననిరి మానవాదారు ఆస్తి విలువ 14 లక్షల 50 వేలని, మంగ్రోలు ఆస్తి 19 లక్షల 90 వేలదని సర్దార్ పటేలుగారు చెప్పిరి ఇంకా కొంత 'వాకఫ్' ఆస్తి యుండెనని, దానిని మట్టుకొనుట ప్రభుత్వోద్దేశ్యముకాదని సర్దారు చెప్పిరి వేలు పలివారికి అపోహలు కలిగించుదివిషయములను చర్చలో ప్రకటపెట్టుట సరియైనది కాదనిరి

సర్దారు ప్రతిపాదించిన ఒక సవరణతో సహా బిల్లు ఆమోదింపబడెను

## మహాత్మునికి శాంతి సన్మానం

కలకత్తా, ఫిబ్రవరి 7 బెంగాలు రాయల్ ఏషియాటిక్ సొసైటీవారు తమ 165 వార్షికోత్సవమందు తమ శాంతి, సంస్కృతి బహూకృతిని గాంధీ మహాత్మునికి కానుకగా నొసంగిరి

## హిందూన్యాయశాస్త్రం

(1 వ పేజీ తరువాయి)

రద్దుకావలెనన్న (లేక విడాకులు ఇవ్వవలెనన్న) భార్యాభర్తలలో ఒకరి కోరిక ముఖ్యము కాని ప్రభుత్వమునకు ఆ వివాహము బాధకముగా పరిగణించు ప్రత్యేక పరిస్థితులలోనూ, అటువంటి ముఖ్యపరిస్థితులలోనూ ఇతరుల ప్రమేయముతోకూడా వివాహము రద్దగుట, విడాకులు ఇచ్చుట జేయవచ్చును

(5) దాంపత్య ధర్మములను నిర్వహించక పోవుటచే వచ్చిన వివాదములలో డిక్రీ ఇచ్చిన శిక్షల లోపుగా ప్రతివాది దాంపత్యధర్మములను నిర్వహించలేక పోయినచో ఆ వివాహము రద్దుకావలెను డిక్రీ ఇచ్చిన శిక్షలకరగుట లేక ఆపైన వారు దాంపత్య జీవితమును గడపక పోయిన వివాహము రద్దుకావచ్చును.

(6) వ్యభిచారము వివాహనిచ్ఛేద కారణములలో నొకటిగా పరిగణించవలెను

(7) సక్రమాధికారము గల న్యాయస్థానము వివాహము రద్దయినట్లు ప్రకటించువరకూ వివాహము చెల్లనట్లే భావించవలెను

(8) ఒక వివాహమును రద్దుచేస్తూ డిక్రీ ఇవ్వబడిన తరువాత, ఎంతకాలము వరకూ వారు తిరిగి వివాహ మాడరాదో నిర్ణయిస్తూ ఒక కాలపరిమితిని నిర్ణయించవలెను

## దత్తత

(9) దత్తత అనునది బిల్లులో చెప్పబడినదానికి భిన్నముగా జరగరాదు వితంతువు హిందూ మతమును వదులుకున్నచో దత్త కార్యపీఠపాక్కడను గోల్పోవును తండ్రి సన్యాసమును స్వీకరించినను, మతాంతరు డైనమనుమరుని దత్తకరు ఇచ్చుహక్కు తల్లికి ఉండవలెను

## ఆస్తిహక్కు; పరంపర:

(10) హిందూపురుషుని ఆస్తికైవచ్చు హక్కుదారులు పరంపరలో కిందిరీతులు చేయవలెను

(1) మనుమలు, మనుమరాండ్రవరకు తప్ప గాంధర్వరాసికి చెందిన వారసులందరినీ పరంపరనంతో తొలగించవలెను

(11) ఆస్తిదారుని తండ్రియొక్క, లేక సోదరులయొక్క వితంతువులు తప్ప ఇతర గోత్రజుల వితంతువులను హక్కుదారుల పట్టికలోనుండి తొలగించవలెను

(111) హక్కుదారులలో ప్రథమగణ్యులైనవారిని ప్రేమ, అనురాగముతో నుట్టి నిధిజించితిమి ఆస్తిదారుని సోదరీ సోదరులు, తల్లిదండ్రులు మొదలైనవారందరికీ ఒకేసారిగా (పరంపరగా కాక) ఆస్తిలో భాగములు రావలెను

(IV) జ్ఞాతులు, దాయాదులు బంధువులు మొదలైనవారిని చాలవరకు హక్కుదారులనుండి తొలగించితిమి

(V) అతిమసంతానం, (నంబూద్రి ఆచారం), మాతృమతశాయం (తమిళనాడు) మొదలగు ప్రాంతీయాచారాలు తొలగించవలెను

(VI) ఆస్తి 5 వేల రూపాయలకు మించనిదైతే అంతా వితంతువుకు పోవలెనన్న అంశమునకు మేము అంగీకరించము

(VII) కుటుంబీకుడు కుమారునితో పాటు ఆస్తిలో సమాన వాటాదారుడవలెను

(VIII) పురుషుడు మరణిస్తే భార్యకు పిల్లలకు అందరికీ హక్కు యేర్పడినట్లే స్త్రీ మరణిస్తే భర్తకు, పిల్లలకు హక్కు ఏర్పడవలెను

(IX) పునర్వివాహం చేసుకుంటే మొదటి సంబంధపు ఆస్తిలో హక్కు వుండకూడదు

## భరణం పోషణ బాధ్యత

(11) చట్టము

# ప్రజాస్వామికమునందు ప్రచురణశాఖ ప్రధానాంగము

## ప్రచురణశాఖా మంత్రుల సమావేశములో నెహ్రూ ప్రసంగం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 "మనము నిర్వహించుచున్నట్టియూ, నిర్వహింపనున్నట్టియూ, సర్వకార్యక్రమములకునూ ప్రజానుమోదమును సంపాదించుట అత్యవసరమై యున్నది సర్వమునూ, ఎప్పటికప్పుడు ప్రజలకు సక్రమముగా విశదపరచి వారి సానుభూతిని సంపాదించుట అత్యవసరము" అని నేడు ప్రధాని నెహ్రూ, వార్తాశాఖా మంత్రుల అంతర్రాష్ట్రీయ సమావేశమందు ప్రసంగించిరి

ప్రజాస్వామికమునందు ప్రచురణశాఖ అత్యంత ప్రధానాంశమై యున్నది నిజమునకు ఒక ప్రజాస్వామికమేనన పని లేదు ఎట్టిప్రభుత్వమునకైననూ అది ప్రాణస్థానమే ప్రజలతో సన్నిహితులగుచుండి యంతమాత్రమున చాలదు వారి సానుభూతి సహకారములను సంపాదింపవలసి యున్నది ప్రజల పాంథిక జీవితముతో బలవంత బ్రాహ్మణార్థముగా తప్ప, జోక్యము పట్టించుకొని పాతరకపు ప్రభుత్వములకైతే, ప్రజలతో ఇట్టి సాన్నిహిత్యమేర్పడవలసిన యవసరముగాని ప్రచురణశాఖయం దింత జాగ్రత్త వహింపవలసిన యవసరముగానిలేదు కాని, నేడు మన స్థితి అట్టిదిగాదు. ఆర్థిక పాంథికరంగములయందు నేడు మన ఎనేక సమస్యలను సాధింపవలసి యున్నది కేంద్రమునగాని, రాష్ట్రములయందుగాని కూర్చుని మన యిష్టమువచ్చిన పరిపాలనా విధానముల నిర్ణయించి ప్రయోజనములేదు మన కార్యక్రమము సర్వస్వమూ ప్రజలకు సక్రమముగా విదితముచేసి, వారి సహకార సానుభూతులను సంపాదించినగాని, మనకు సున్నపాకు తొడిమయూ కదలదు

"నిమర్శన చేయుటలో రెండుపద్ధతులున్నవి-అందు మొదటిది విషయమునం తనూ సక్రమముగా అవగాహన చేసుకొని, సానుభూతితో, లోపాలోచనములను ఎత్తి చూపి కర్తవ్యమును ప్రబోధించునది, రెండవది-విషయావగాహనలేక, వాస్తవ పరిస్థితులకు కన్నుల మూసుకొని, కేవలము, విమర్శించుట పరమాశయముగా విధ్వంసకరీతిని పెరపబడునది ఈ కారణముగా ప్రజలకు సర్వమునూ విశదపరచి, మన కార్యక్రమముపట్ల వారి ఆమోదమును సంపాదించుట అత్యావశ్యకమగుచున్నది

"ప్రభుత్వములొక్క మంచి చెడుగు లనుగూర్చి ఆలోచించునప్పుడు, ప్రజలు మనము చేయుచున్న నిర్మాణ కార్యక్రమముల దృష్ట్యా భర్పించెదరు ఏ నిర్మాణ కార్యక్రమమైన తీసుకొనుడు - హైడ్రో ఎలెక్ట్రిక్ పథకాలు, నదీనదబంధన ప్రణాళికలూ, ఈ పెద్ద పెద్ద నిర్మాణపథకములున్నవి-జాతీయ సముద్ధరణకు ఇవి మూలపురుషులైన నిర్మాణపథకము - యీ విషయము ప్రజలకు లేటలెల్లమగునట్లు అర్థము చేయవలసియున్నది ఇందుకుగల సాధకబాధకములూ, కష్టనష్టములు, ఖర్చుకరామతులు సమస్తమూ వారికి తెలుపవలసి యున్నది

"నిన్నటి, గంగకద్దరి, మీరట్ జిల్లాలోని హస్తినాపురము వెళ్లియుంటిని అచ్చట, కాందిశీక పునరావాస కార్యక్రమముగా సంయుక్తరాష్ట్ర ప్రభుత్వము, ఒక వ్యాసాయిక కేంద్ర ప్రణాళికను సాగించుచున్నది ఆ కార్యక్రమమునందలి ప్రతి అంగుళమునూ ఎంతో ఉత్సాహమును చేకూర్చునదిగాయున్నది మరి రియా వ్యాధికి అటపట్టియు, యుగయుగములుగా, ఎందుకూ కొరగాక, వ్యర్థముగా పడియున్న అబ్రాబంబెరను, పభుత్వికుడాయిగట్టి అంకురింపచ్చుచున్నది ప్రస్తుతమునకు మలేరియాపు స్వస్తి చెప్పుటకు వారు ప్రయత్నించుచున్నారు ఈ కార్యక్రమము పూర్తియైనవెంటనే వారు వ్యవసాయమున కుపక్రమించుటకు ముందుముందు ఇది ఆర్థికముగా ఎంతో లాభదాయకము కాగలదు ప్రస్తుతము కాందిశీకులకు జీవన భృతిని కల్గించుటకు ఈ ప్రణాళిక యెంతో ఉపకరించుచున్నది

ఈ కార్యక్రమ మంతియూ ప్రజానీకమునందు ఎంతో ఔత్సుక్యమును కలిగించి గా యున్నది ఇట్టివానిని గూర్చి లేదోని అపోహకల్పనలను అల్లి ప్రచారము చేయవలయునని వారు నా అభిలాష, ఉన్న వాస్తవ స్థితిగతులను మాత్రమే ప్రజల కెరుకపరచవలయును లేనిపోని వాగాడంబరములకు గాని, ఉత్ప్రేక్షలకు గాని ఇందు తావుండరాదు వాస్తవిక విషయ సంగ్రహము ప్రధానాంశమై యున్నది మనలను నేడనేకమైన ప్రధాన సమస్యలు బాధించుచున్నవి వీనిని సక్రమముగా సెరుగొని సాధించుటకు మనము అనుసరించుచున్న విధానము లేవో ప్రజలకు తెలుపవలసి యున్నది

"ప్రజాబాహుళ్యమందు విజ్ఞాన వ్యాప్తిని చేయుటకు బలిములు నేడెంతో ఉపయుక్తముగా నున్నవి కొన్ని దేశముల యందు ఫలిముల రాశతో విద్యా ప్రబోధ వాపద్ధతులు మొత్తముగా మారిపోయి ఈ నూతన పద్ధతులవలంబింప బడుచున్నవి ప్రజాబాహుళ్యమందు విజ్ఞాన వ్యాప్తి యొనర్చుటకు వార్తాచిత్రములు అత్యంత ప్రయోజనకరములైన సాధనములని నేను నమ్ముచున్నాను జనబాహుళ్యగల మన దేశమునందు విజ్ఞానవ్యాప్తి జరుగుటకు ఇవి చరమ సాధనములు విద్యాభివృద్ధికినీ, సంస్కృతీ వ్యాపనమునకునూ అనేక దేశములు ఈ వార్తాచిత్రములను (డాక్యుమెంటరీ ఫలిమ్సు) బహుళముగా వాడుచున్నారు" అనిరి

## సర్దార్ పటేల్ ప్రసంగం

ప్రధాని తరువాత, ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రసంగించుచూ,

"మనకున్న పరిమితావకాశములను పరిహరించుకొని కేంద్ర, రాష్ట్రవార్తా శాఖలు, ఒక సమన్వయిపద్ధతిని, ప్రచార కార్యక్రమమును నిర్వహింపవలసి యున్నది" అనిరి

రేడియో ప్రచారమును గూర్చి సర్దార్ జీ ఇట్లు తెల్పిరి

"రేడియో నిన్నగాక మొన్నటి వ్యాప్తిలోనికి వచ్చియున్న సాధనమైనను, నేడిది అత్యంత ప్రధానస్థానము నాక్రమించుచున్నది ప్రతిదానికిని పత్రికలపైనను, బహిరంగసభలపైనను ఆధారపడి మనము పనిచేయగలుగుట దుర్లభము మనము రేడియో ప్రసారశాఖయందుఖర్చు పెట్టుచున్న మొత్తమును సక్రమముగా వినియోగింప గలిగితేనే అత్యంత ప్రయోజనములు సాధింపగలము ఈ శాఖ మన కెంతో సహకారిగా నుండగల్గును రాష్ట్ర ప్రభుత్వములనూ, స్థానిక ప్రభుత్వములనూగూడ యీ విషయమై, సరియైన శ్రద్ధవహించిన యెడల, లక్షోపలక్షల ప్రజానీకమునకు మనము సన్నిహితులము కాగలము ఈ సామాన్యప్రజ లందరికినీ పత్రికలు అందుబాటులోనూ ఉండవు, వాటియందు వాస్తవిక సత్యము లేక ప్రకటింపబడునని నమ్మకమునూ లేదు పల్లె ప్రాంతములలో వ్యాప్తియందుండి, ప్రాథమిక దశలోనున్న పత్రికలు చదువుటలవ ప్రజలకు సత్యములన్న, అసత్యము లెక్కువగా అందజేయ బడుచున్నవి సత్యాసత్యములను జాగరూకతతో పరిశీలించి రేడియోద్వారా ఆ వార్తలు ప్రజలకు అందజేయ గలిగినయెడల, లక్షలాది ప్రజలకు వాస్తవిక విషయములు బోధపడియెంతో మేలు చేకూరగలదు ఇందుకు గ్రామ గ్రామమునకూ సమిష్టి రేడియో సెట్లు వ్యాపింపచుటఅత్యవసరమైయున్నది. ప్రభుత్వప్రచారమును దిగ్విజయముగా నిర్వహించుటకు ఈ కార్యక్రమ మెంతో ఉపకరించును

"ఇప్పుడు ప్రజలలో విరివిగా ప్రచారము కావలసిన విషయములలో ఆహారసమస్య ప్రధానమైనది ఈ ఆహారధాన్యముల కొరతివలన ప్రభుత్వమూ ప్రజలూకూడా ఎన్నో చిక్కులు పడవలసి వచ్చుచున్నది అందుచేత ప్రజలలో ఈ విషయమై యెంతో ప్రచారము జరుగవలసి యున్నది ఏ పరిస్థితులలోనూ ఆహారపదార్థములను దుబారా చేయుట ప్రమాదకరమని ప్రజలకు నచ్చ చెప్పవలసి యున్నది ఆహారసముపార్జనకు మన సర్వశక్తులనూ వినియోగింపవలసిన బాధ్యతను ఎరుక చేయవలసియున్నది నేడు ఇది ప్రచారశాఖ తన కున్న అన్ని హంగులనూ సమీకరించుకొని ప్రచారమును కేంద్రీకరింపవలసిన యేకైక సమస్య ఈ విషయమై మీరు నాతో యేకీభవించుచున్నట్లయితే, ప్రజలకు సన్నిహితులుగా పోయి ఈ సమస్యను పరిష్కరించుటకు సర్వశక్తులను వినియోగించి ప్రభుత్వమునకు సహాయపడవలసినదిగా ప్రజలను వేడుకొనవలసి యున్నది పిలైనంత మట్టసముగా వాడుకొని మిగుల ధాన్యమునంతనూ ప్రభుత్వమునకు అప్పగింత పెట్టవలసినదిగా వారికి నచ్చ చెప్పవలెను అధికతర ధాన్యోత్పత్తికి కంకణబద్ధులు గావలెనని ప్రోత్సహింపవలెను ప్రభుత్వము తిరిగి కంట్రోలు ప్రవేశ పెట్టవలసిన దుస్థితి యేల కలిగెనో వారికి తెలుపవలెను

"మీ రందరునూ ఈ విషయమై సక్రమముగా ఆలోచించి ఒక సమైక్య ప్రణాళికను తయారు చేయవలయును ఒకే గొంతుగా మనమందరమూ ప్రజలవద్దకు పోయి వచ్చుచెప్పిన వారిని సక్రమమైన పద్ధతులలోనికి మార్చగలుగుదుమనుట నిస్సంశయము ప్రస్తుతము ప్రభుత్వమును విమర్శించుటకు మాత్రమే ప్రజలకు గలయాత్తుశక్తులు వినియోగింప బడుచున్నవి ప్రభుత్వమునెడ తప్ప లెన్నుట మాత్రమే ఏకైక లక్ష్యముగా నున్నది విమర్శింపనచ్చును—కాని ప్రభుత్వము చేసిన ప్రతి పనినీ నిరంతరమూ దూషిస్తూ కూర్చుంటిమి, యే విధముగానూ మనకు ప్రయోజనము కలుగదు"

ఆయా యితర విషయములు ప్రసంగించుచూ సర్దార్ జీ

"కేంద్రమునందలి రేడియో - వార్తాశాఖలు నా ఆధిపత్యములో నున్నవి ఆదిశలో ఈ శాఖలకు బాధ్యత వహించవలసి వచ్చినప్పుడు నేను చాల సందేహించితిని, కారణ మేమనగా, ఇట్టి ప్రచారము వలన యెథో ప్రయోజనము సాధింపబడగలదని నాకు నమ్మక ముండెడిదిగాదు, కాని అనుభవమున నేను నేనొకటి తెలుసుకొనగలిగినాను 'ఎట్టి సత్కార్యమైననూ పరిశుద్ధమైన ప్రచారము లేకపోవుట వలన నిష్ప్రయోజనమైపోవును"

ఈ సమావేశమునకు అధ్యక్షత వహించిన ఆర్ ఆర్ దివాకర్ గారు ప్రసంగించుచూ

"ఒక నిర్ణీతవిధానము ననుసరించి విస్తృతమైన ప్రచారము జరుగుట అత్యవసరము ప్రతి ప్రజాప్రభుత్వమునూ, తన యజమానులైన ప్రజకు సర్వమునూ విన్నవించుకొనుచుండుట విధియైయున్నది

ప్రపంచమునందలి సర్వదేశములనూ, వారి ప్రచారములతో ప్రపంచమునంతనూ నుంచెత్తుటయే ఒక దానితో నొకటి పోటీపడుచున్నవి ఈ వైదేశిక ప్రచారములు ప్రాంతీయ భాషలలోనికికూడ విరివిగా ప్రాకుచున్నవి ప్రజాభిప్రాయమును స్థిరీకరించుటయందు ప్రాంతీయ భాషా పత్రికలు ప్రధానస్థాన మాక్రమించుట గమనింపదగియున్నది

ఈ దేశమునందు బలవత్తరమై ప్రజాస్వామ్యంలో పెంపొందుటకు, మనము నిర్వహింపవలసిన బాధ్యతలేమో చర్చించుకొనుటకు నేడు మన మిచ్చట సమావేశమై యున్నాము మనము చేయవలసినపని, ప్రచారము కాదు, ప్రచురణ"

వారి ప్రసంగము పూర్తియైన పిదప, ప్రచురణశాఖ కంతకునూ మొత్తముగా ఒక సమైక్య విధాన మేర్పరచు విషయము సమావేశమునందు చర్చకు వచ్చెను ఇందుకుగల సాధకబాధకములన్నియూ అలోచింపబడెను ఈ విషయమై యీ సక్రమమైన నిర్ణయికను తయారుచేయుటకు ఒక ఉపసంఘమునూ ఏర్పాటు చేయబడెను

రేడియో శాఖకు సంబంధించిన మరికొన్ని సమస్యలుకూడ చర్చింపబడెను గ్రామీణ ప్రాంతములందు రేడియో సెట్లను పెంచు విషయముకూడ చర్చకు వచ్చెను

ఫిలిముల ఉత్పత్తి, ఎంపికలు, మొదలగు విషయాలు—ఇంకా యితర దృశ్యకూ ప్రచారములకు సంబంధించిన విషయము చర్చకు వచ్చెను

# దేశము నెదుర్కొనుచున్న ఆర్థిక చిక్కులు

## కేంద్రప్రభుత్వ ఖర్చులు అంచనాను మించినది

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 ఈ ఆర్థిక సంవత్సరపు తొలి ఎనిమిది మాసములు అదాయ వ్యయములనుగురించి కేంద్రప్రభుత్వము చేసిన ప్రకటనపై బయలుదేరిన అభిప్రాయములు కొన్ని సరికావు దేశము రెండుక్కల ఆర్థికస్థితి పైకి కనుపించినంత తృప్తికరముగాలేదు విదేశీమారకము క్లిష్టముగా నున్నది ఆహారము కొరకును తదితరములకును ఏటా అరు ఖర్చు విపరీతముగా నున్నది గత హారము ప్రకటించిన అంకెలు సంవత్సరాంతమునకు పూర్తిగా మారిపోవచ్చును. నారదిమీదను, లేయాకుమీదను వసూలుచేసిన పన్నులు పెంగాలు, దీపారరాష్ట్రములకు ఇచ్చివేయవలసియున్నది రాబడి పన్నులోని వాటాలు అన్ని రాష్ట్రములకును పంచవలెను దిగుమతులు బాగా హెచ్చుటచే సుంకముద్వారా రాబడి హెచ్చినను, బడ్జెటు అంచనాలకు మించి మొత్తము వ్యయము 40 కోట్లు అయినది రాబడి ఏమియు పెరగలేదు కాశ్మీరు యుద్ధ విరమణవలన ఆర్థిక లాభము లేదు యుద్ధమున్న సమయములో కాశ్మీరులో సైన్యము లుండుటచే ఖర్చు ఒకటిగానే యుండును బడ్జెటుపై కొన్ని కొత్తభారములు పడినవి కరువుభత్యములు పెంచుట లన 15 కోట్లు ఖర్చు పెరిగినది ఈయేడు దిగుమతులు విరివిగా జరుగుటచే పైసంవత్సరము సుంకములు రాబడి తరుగవచ్చును రక్షణ ఖర్చు పెరిగినవి ఇది రలో రక్షణశాఖవారు మిలుల ఆయుధములను వినియోగపరచి ఇవి అయిపోవుచుండుటచే ఇకముందు అయుధములుదిగుమతి కావలసియుండును

లికను తయారు చేయవలయును ఒకే గొంతుగా మనమందరమూ ప్రజలవద్దకు పోయి వచ్చుచెప్పిన వారిని సక్రమమైన పద్ధతులలోనికి మార్చగలుగుదుమనుట నిస్సంశయము ప్రస్తుతము ప్రభుత్వమును విమర్శించుటకు మాత్రమే ప్రజలకు గలయాత్తుశక్తులు వినియోగింప బడుచున్నవి ప్రభుత్వమునెడ తప్ప లెన్నుట మాత్రమే ఏకైక లక్ష్యముగా నున్నది విమర్శింపనచ్చును—కాని ప్రభుత్వము చేసిన ప్రతి పనినీ నిరంతరమూ దూషిస్తూ కూర్చుంటిమి, యే విధముగానూ మనకు ప్రయోజనము కలుగదు"

ఆయా యితర విషయములు ప్రసంగించుచూ సర్దార్ జీ

"కేంద్రమునందలి రేడియో - వార్తాశాఖలు నా ఆధిపత్యములో నున్నవి ఆదిశలో ఈ శాఖలకు బాధ్యత వహించవలసి వచ్చినప్పుడు నేను చాల సందేహించితిని, కారణ మేమనగా, ఇట్టి ప్రచారము వలన యెథో ప్రయోజనము సాధింపబడగలదని నాకు నమ్మక ముండెడిదిగాదు, కాని అనుభవమున నేను నేనొకటి తెలుసుకొనగలిగినాను 'ఎట్టి సత్కార్యమైననూ పరిశుద్ధమైన ప్రచారము లేకపోవుట వలన నిష్ప్రయోజనమైపోవును"

ఈ సమావేశమునకు అధ్యక్షత వహించిన ఆర్ ఆర్ దివాకర్ గారు ప్రసంగించుచూ

"ఒక నిర్ణీతవిధానము ననుసరించి విస్తృతమైన ప్రచారము జరుగుట అత్యవసరము ప్రతి ప్రజాప్రభుత్వమునూ, తన యజమానులైన ప్రజకు సర్వమునూ విన్నవించుకొనుచుండుట విధియైయున్నది

ప్రపంచమునందలి సర్వదేశములనూ, వారి ప్రచారములతో ప్రపంచమునంతనూ నుంచెత్తుటయే ఒక దానితో నొకటి పోటీపడుచున్నవి ఈ వైదేశిక ప్రచారములు ప్రాంతీయ భాషలలోనికికూడ విరివిగా ప్రాకుచున్నవి ప్రజాభిప్రాయమును స్థిరీకరించుటయందు ప్రాంతీయ భాషా పత్రికలు ప్రధానస్థాన మాక్రమించుట గమనింపదగియున్నది

ఈ దేశమునందు బలవత్తరమై ప్రజాస్వామ్యంలో పెంపొందుటకు, మనము నిర్వహింపవలసిన బాధ్యతలేమో చర్చించుకొనుటకు నేడు మన మిచ్చట సమావేశమై యున్నాము మనము చేయవలసినపని, ప్రచారము కాదు, ప్రచురణ"

వారి ప్రసంగము పూర్తియైన పిదప, ప్రచురణశాఖ కంతకునూ మొత్తముగా ఒక సమైక్య విధాన మేర్పరచు విషయము సమావేశమునందు చర్చకు వచ్చెను ఇందుకుగల సాధకబాధకములన్నియూ అలోచింపబడెను ఈ విషయమై యీ సక్రమమైన నిర్ణయికను తయారుచేయుటకు ఒక ఉపసంఘమునూ ఏర్పాటు చేయబడెను

రేడియో శాఖకు సంబంధించిన మరికొన్ని సమస్యలుకూడ చర్చింపబడెను గ్రామీణ ప్రాంతములందు రేడియో సెట్లను పెంచు విషయముకూడ చర్చకు వచ్చెను

ఫిలిముల ఉత్పత్తి, ఎంపికలు, మొదలగు విషయాలు—ఇంకా యితర దృశ్యకూ ప్రచారములకు సంబంధించిన విషయము చర్చకు వచ్చెను

# డివిడెండ్ల పరిమితవు బిల్లు

## సెలెక్టుకమిటీకి నివేదనకు అధినివేశశాసనసభామోదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 ప్లస్ కంపెనీల డివిడెండ్లను పరిమితముచేయుటకై ఆర్థిక మంత్రి డా॥ జాన్ మత్తయిగారు అధినివేశశాసనసభలో ప్రతిపాదించిన బిల్లు నేడు సెలెక్టు కమిటీకి నివేదింపబడినది

సెలెక్టు కమిటీకి నివేదించవలెను ప్రతిపాదనను సమర్థించుచు కృష్ణమూర్తిరావుగారు, దేశమున ఆర్థిక జాతీయ నిరోధకమునకు యీ మాత్రము చర్య చాలదనీ, ఇప్పటివరకు ఆర్థికమంత్రి వివరించిన బాగుండెడివనీ చెప్పిరి అదనపు ధనమును స్తంభింపజేయుటకు, నిర్బంధ నిల్వల విధానమును అమలు జరుపుటకు పూనుకొనినప్పటికి అధికచలామణిని నిరోధింప జాలమని కూడ అనిరి డివిడెండ్ల పంపిణీ విషయమున కొత్త, పాతకంపెనీలన్నిటికి ఒక విధమైన నియమము అమలుజరుగవలెననీ, అదనపు లాభములకు ఏ విధముగ పెట్టుబడి చూపవలెనో బిల్లు సూచించుట లేదనీ సూచించిరి

ప్రొ॥ కె టి షా గారు దేశమున అధిక చలామణి నిరోధమునకు ఈ బిల్లు ఆట్టే ఉపకరించదనిరి వస్తుసామగ్రి ధరలు విపరీతముగ పెరిగివున్నను కొత్త కంపెనీలకు విస్తారముగ లాభము రావాలనీ, అని నూరింట అరవంతుల డివిడెండ్లను పంచిపెట్ట లేవనీకూడ ప్రొ॥ షా గారినిరి ఈ బిల్లు ప్యాసైనను ఐదు, లేక ఆరుకోట్ల రూపాయలనుమించి మిగ్గుచేలేరనీ, లాభములు పంపిణీని పరిమితము చేయుటేగాక, తద్వారా మిగిలిన ధనము సక్రమముగ ఉత్పత్తికై వినియోగించునట్లు చూడవలెననీ కోరిరి ఉత్పత్తి పెంపుదలకు సహాయకారి కాని వ్యయమును నిరోధించుటకు ఏ యే చర్యలు జరగవలసినదీ ఆర్థిక మంత్రి విశదపరచవలెనని కూడ అనిరి

## మత్తాయి సమాధానం

శాసనసభ్యులు చెప్పిన అంశములను సెలెక్టుకమిటీ పరిశీలించగలదని ఆర్థిక మంత్రి డా॥ జాన్ మత్తాయిగారు తమ సమాధానములో చెప్పిరి

## టీ కమిటీ బిల్లు

భారతదేశమున 'టీ కమిటీ' స్థాపనకై వాణిజ్యమంత్రి శ్రీ సి నియోగిగారు ప్రతిపాదించిన బిల్లునూ సెలెక్టుకమిటీకి నేడు నివేదింపబడెను బిల్లు ఆశయములను నియోగిగారు బహదీకరించిరి

## ప్రశ్నోత్తరములు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 1949 సంవత్సరంలో 40 లక్షటన్నుల ఆహారధాన్యములు దిగుమతి చేయబడుననీ, ఈ దిగుమతి సంవత్సరమంతటా జరుగుచునే యుండుననీ, ధరలు అప్పటప్పటి పరిస్థితులను బట్టి నిర్ణయింపబడునని భారత ఆహారశాఖా మంత్రి శ్రీ కాంజాన్ దొలత్రాం నేడు అధినివేశశాసనసభలో ప్రశ్నోత్తర సమయంలో చెప్పెనెను

1949 జనవరినుండి జూన్ వరకూ ఎక్కడినుండి అయితేనేమి, మొత్తం 17 లక్షల 81 వేల టన్నుల ధాన్యమును ఇండియాకోసం అంతర్జాతీయ ఆహార సంఘం తాత్కాలికంగా కేటాయించినదనీ, వీనిలో 4 81 000 టన్నులు బియ్యం, 12 లక్షల టన్నులు గోధుమలు, లక్ష టన్నులు మొక్కజొన్నవట్టా అనీ దొలత్రాంగారు అరో కె విద్యాగారి ప్రశ్నకు సమాధానమిచ్చిరి

ఆహార, వ్యవసాయిక మహాసభ ఇండియాకు వ్యవసాయిక యంత్ర సామగ్రి నిచ్చుట కెట్టి పదుపాయము లేదనీ అడగగా, "ఇండియాకు గాని, మరే సభ్యదేశానికి గాని ఆ వ్యవసాయ యంత్రసామగ్రి పదుపాయము లేమీ నూటిగా చేయజాలదు ఈ విషయం ఆయాదేశాలు ప్రత్యేకంగా తమలోతాము ఒప్పందం చేసుకోవలెను మహాసభ వార్షిక సమావేశంలో ప్రపంచ ఆహారపరిస్థితి పర్యవేక్షింపబడినది" అని దొలత్రాం చెప్పిరి

విద్యా ప్రశ్న—ఆ వ్యవ మహాసభకు ఇండియా ప్రతినిధి వర్గనాయకుడుగా వెళ్లిన ఆయన విదేశాలనుండి ఇండియాకు యంత్రసామగ్రి తప్పక లభించునని చెప్పెను యంత్రసామగ్రిధరలు సరసముగా ఉన్నవో లేవో నేను తెలిసికోవచ్చునా?

జవాబు యంత్రసామగ్రికై ప్రత్యేక చర్చలేమీ జరుగలేదు ఇండియాకు కొంత సామగ్రి ఇవ్వబడుటకు సుగమమైన దారి మాత్రం ఏర్పడినది అంతేకాని "మాకింత సరుకు కావాలి" అని ఇండియా ఎవరితోనూ అనలేదు

విద్యా ఇండియా ప్రతినిధి నాయకుడు ఏమైన నివేదికను సమర్పించెనా?

జవాబు ఆహా నివేదికనిచ్చి నాడు కాని దానిలో సంప్రదింపులు ఏమీ జరిగినట్లులేదు సంప్రదింపులు జరుపవలసిన సమయమింకా రాలేదు

ప్రస్తుతం ఎక్కడెక్కడ క్షామబాధ కలిగినదీ అని పండిత్ ముకుటబిహారీలాల్ భార్గవ అడిగిన ప్రశ్నకు సమాధానంగా దొలత్రాంగారు "పంజాబ్, సౌరాష్ట్ర, కచ్, భోపాల్, అజ్మీర్-మీర్వారాలలో కొన్ని భాగములు ప్రస్తుతం క్షామబాధితములై యున్నవని అన్నారు

1949 లో ఎంతెంత ఆహారధాన్యాలు కావలసినదీ ఆయా స్థానిక ప్రభుత్వములు కేంద్రమునకు తెల్పినవనీ, అక్కడికి గరిష్ఠ సరఫరాలను చేయుటకు ప్రభుత్వమేర్పాట్లుచేయుచున్నదనీ, క్షామంఇరత చోట్లకు ప్రాణ అవకాశం లేకుండా తాము చేయుచున్నామనీ కూడా దొలత్రాంగారు చెప్పిరి

## మిలిటరీ డిపోలందలి గుడ్డ

పూనా మిలిటరీ డిపోలోని 1,08,50,000 రూ ఖరీదైన గుడ్డను, ఇతర చోట్ల డిపోలోని 3½ కోట్ల రూ గుడ్డను ప్రజకు విడుదల చేయబడుననీ, ఈ గుడ్డ సైన్యమునకు అవసరమైనదాని కంటే ఎక్కువగా ఉన్నదనీ డా॥ శ్యామప్రసాద ముఖర్జీ సిద్ధాగారి ప్రశ్నకు సమాధానమిచ్చిరి

ఈ గుడ్డ ఇంతవరకూ ఎందుకు విడుదల కాలేదని తిరిగి యడుగగా, రక్షణాధికారుల ఉపయోగానికిగాను ఆ గుడ్డ నిలవ ఉంచబడినదనీ, సైన్యమున కెంతకావలెనో తిరిగి లెక్కలు వేసేటంతవరకూ విడుదల చేయవద్దని రక్షణశాఖ కూడ నిషేధించుటచే విడుదల చేయబడ లేదనీ, త్వరగా విడుదల చేయుటకు చర్చలు జరుగుచున్నవనీ ముఖర్జీగారు చెప్పిరి

ఇండియాలోని పౌరవిమానయానమును ఇప్పట్లో జాతీయముచేయు ఆలోచన ప్రభుత్వమునకులేదని, రాకపోకల మంత్రి రాఫీ అహ్మద్ కిద్వాయ్ పండిత్ భార్గవ అడిగినప్రశ్నకు సమాధానంగా చెప్పెను ప్రభుత్వపు పారిశ్రామిక వైఖరి దృష్ట్యా ఈ విషయ పరిశీలింపబడవలసి యున్నదనికూడ ఆయన చెప్పెను

ప్రయోగిక విమానములు రాత్రిళ్లుకూడ సంచరించుటకు ప్రభుత్వమింకా సంపూర్ణంగా ఏర్పాట్లు చేయలేదనీ, ప్రస్తుతం తపాలామాత్రమే రాత్రిళ్లు చేరవేయ బడుచున్నదనీ రాకపోకల ఉపమంత్రి పర్దీల్ లాల్ గారొక ప్రశ్నకు సమాధానమిచ్చిరి

## ఉక్కు కర్మాగారాలు

ఇండియాలో ఏడాదికి 10 లక్షల టన్నులఉక్కు సత్పత్తిచేసే ఒక కర్మాగారం నిర్మించుట లాభకరమా, అయితేనే లక్షటన్నులచొప్పున ఉత్పత్తి చేసే రెండు కర్మాగారాలు లాభకరమాయని తేల్చుటకు నియమింపబడిన నిపుణులకమిటీ తమ పరిశీలనలు పూర్తిచేసిరనీ, కొద్దిరోజులలో వారినివేదిక అందుననీ, ఆపైన ఏ చర్యలు తీసుకోవలసిన్నో నిర్ణయింపబడుననీ ప్రొ॥ రంగా అడిగినప్రశ్నకు పారిశ్రామికమంత్రి డా॥ ముఖర్జీ సమాధానమిచ్చిన

# దాన్యంధరలోరవాణా ఖర్చుతగ్గింపు

## రాష్ట్రప్రభుత్వనిశ్చయం

మద్రాసు, ఫిబ్రవరి 7 ఉత్పత్తిదారులనుండి ప్రభుత్వం ధాన్యంగాని, బియ్యంగాని సేకరించునప్పుడు ఇచ్చే ధరలో, ఆ పంటకు రైల్వే స్టేషనువరకూ చేర్చుటకయిన రవాణా మైలేజ్ రేటును కోసివేసి, మిగతాది ఇచ్చుటకు రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించినట్లు తెలియుచున్నది

### పరిశ్రమల మంత్రి పర్యటనము

పరిశ్రమలమంత్రి శ్రీ హెచ్ సీతారామరెడ్డిగారు యీనెల 10 వ తేదీ కలకత్తా మెయిలులో విజయవాడకువెళ్లి మరుసటిరోజున అక్కడ వసంత్ సోపవర్క్సు ప్రారంభోత్సవంజరిపి ఆంధ్ర ఇంజనీరింగ్ కంపెనీ విజయవాడ ఉక్కు లోహ పరిశ్రమల లిమిటెడ్ సందర్శింతురు విజయవాడనుండి వారు 11-వ తేదీ రాత్రి బయల్దేరి 12 వ తేదీ ఉదయం చెన్నపురికి వస్తారు శ్రీ సీతారామరెడ్డిగారు అదేరోజు రాత్రి కడపకువెళ్లి 13 వ తేదీ ఉదయము ఆనందాశ్రమములో రాయలసీమ నిర్మాణకర్కర్ల మహాసభను ప్రారంభించి 14 వ తేదీ ఉదయము చెన్నపురికి తిరుగుదురు

## మహాత్మాగాంధీ స్మారకనిధి

హిందూదేవాదాయ, ధర్మాదాయము లబోర్డు అధ్యక్షులు ఇట్లు వ్రాయుచున్నారు

హిందూదేవాదాయములనుండి మహాత్మాగాంధి జాతీయ స్మారకనిధికి విరాళమునిచ్చు విషయమున జి-1-49 తేదీ గల బోర్డు సర్క్యులరులో తెల్పినది పర్సెంటేజి సూచనను మాత్రమే విరాళము కనలము యుద్దేశ్యము దేవాదాయసంస్థల అధికారులు యీవిరాళముల విషయమున తమకు ఉచితమనితోచునట్టి మొత్తమును కొంత పొందుటకుగాను దరఖాస్తు చేయవచ్చును

నట్లులేదు సంప్రదింపులు జరుపవలసిన సమయమింకా రాలేదు

ప్రస్తుతం ఎక్కడెక్కడ క్షామబాధ కలిగినదీ అని పండిత్ ముకుటబిహారీలాల్ భార్గవ అడిగిన ప్రశ్నకు సమాధానంగా దొలత్రాంగారు "పంజాబ్, సౌరాష్ట్ర, కచ్, భోపాల్, అజ్మీర్-మీర్వారాలలో కొన్ని భాగములు ప్రస్తుతం క్షామబాధితములై యున్నవని అన్నారు

1949 లో ఎంతెంత ఆహారధాన్యాలు కావలసినదీ ఆయా స్థానిక ప్రభుత్వములు కేంద్రమునకు తెల్పినవనీ, అక్కడికి గరిష్ఠ సరఫరాలను చేయుటకు ప్రభుత్వమేర్పాట్లుచేయుచున్నదనీ, క్షామంఇరత చోట్లకు ప్రాణ అవకాశం లేకుండా తాము చేయుచున్నామనీ కూడా దొలత్రాంగారు చెప్పిరి

## మిలిటరీ డిపోలందలి గుడ్డ

పూనా మిలిటరీ డిపోలోని 1,08,50,000 రూ ఖరీదైన గుడ్డను, ఇతర చోట్ల డిపోలోని 3½ కోట్ల రూ గుడ్డను ప్రజకు విడుదల చేయబడుననీ, ఈ గుడ్డ సైన్యమునకు అవసరమైనదాని కంటే ఎక్కువగా ఉన్నదనీ డా॥ శ్యామప్రసాద ముఖర్జీ సిద్ధాగారి ప్రశ్నకు సమాధానమిచ్చిరి

ఈ గుడ్డ ఇంతవరకూ ఎందుకు విడుదల కాలేదని తిరిగి యడుగగా, రక్షణాధికారుల ఉపయోగానికిగాను ఆ గుడ్డ నిలవ ఉంచబడినదనీ, సైన్యమున కెంతకావలెనో తిరిగి లెక్కలు వేసేటంతవరకూ విడుదల చేయవద్దని రక్షణశాఖ కూడ నిషేధించుటచే విడుదల చేయబడ లేదనీ, త్వరగా విడుదల చేయుటకు చర్చలు జరుగుచున్నవనీ ముఖర్జీగారు చెప్పిరి

ఇండియాలోని పౌరవిమానయానమును ఇప్పట్లో జాతీయముచేయు ఆలోచన ప్రభుత్వమునకులేదని, రాకపోకల మంత్రి రాఫీ అహ్మద్ కిద్వాయ్ పండిత్ భార్గవ అడిగినప్రశ్నకు సమాధానంగా చెప్పెను ప్రభుత్వపు పారిశ్రామిక వైఖరి దృష్ట్యా ఈ విషయ పరిశీలింపబడవలసి యున్నదనికూడ ఆయన చెప్పెను

ప్రయోగిక విమానములు రాత్రిళ్లుకూడ సంచరించుటకు ప్రభుత్వమింకా సంపూర్ణంగా ఏర్పాట్లు చేయలేదనీ, ప్రస్తుతం తపాలామాత్రమే రాత్రిళ్లు చేరవేయ బడుచున్నదనీ రాకపోకల ఉపమంత్రి పర్దీల్ లాల్ గారొక ప్రశ్నకు సమాధానమిచ్చిరి

# "సంస్థానకాంగ

## నోటీసు

మద్రాసు కోఆపరేటివు సెంట్రల్ ల్యాండు మార్టిగేజ్ బ్యాంక్ లి॥

ఈ కంపెనివారిచే నాగపూరులోని మహారాష్ట్ర బ్రాహ్మణ ప్రావిడెంటు నుండి వారి చేత జారీ చేయబడిన మొత్తము రు 10,000/-లు కిమ్మతు కలిగిన A/XXXI 088, B/XXXII 292 నుండి 294, C/XXXII 055 నుండి 057, D/XXXII 074 నుండి 078 నెంబరుల డిబెంచరు బాండ్లు వాటిని చేయబడిన మని తెలియజెప్పినందున, ఈ నోటీసు ప్రచురించిన 30 దినములలోగా నిజమైన ఆక్షేపణలున్నచో తెలియబరచుకొనవలెను. లేనిచో ఆ డుప్లికేటు డిబెంచర్లు జారీ చేయబడునని యిందుమూలముగా తెలియపరచబడినది

ఎం దత్తాత్రేయులు,
కార్యదర్శి,
8-2-49 తేది
లజ్, మైలాపూరు, మద్రాసు 4


ప్యూమిలెట్
రుచ్యమైనది
గొంతు జబ్బుకు
దేవదారునంబంధమైనది
ఊపిరితిత్తులను, గొంతును
అంటుకొనుగములకు రక్షించును
బెంగాల్ కెమికల్ పౌడర్లు
PUMILET
BENGAL CHEMICAL
కలకత్తా :: మద్రాసు
మద్రాసు ఏజంట్లు :
ఎన్ దేశాయ్‌గాండర్ & కంపెనీ,
41, బందరు వీధి, మద్రాసు


## టెండర్లు

తిరుపతి మునిసిపాలిటీ, తిరుపతి

ఇందువలన తెలియజేయడమేమనగా

1949-వ సంవత్సరము ఫిబ్రవరి నెల 24-వ తేదీ సాయంకాలము 4 గంటలవరకు సుమారు రు 700/-లు విలువ గల పబ్లిక్ హెల్త్‌కు కావలసిన సామానులు సప్లయి చేయుటకు గాను సీలు టెండర్లు తిరుపతి మునిసిపల్ కమీషనరుగారిచే తీసుకొనబడును వివరములతో సహా టెండరు పారములు కావలసిన వారు మునిసిపల్ లైబ్రరిలో ఒక రూపాయి చెల్లించి సదరు ఫారము నుండి ప్రతులను టెండరు కంక్షిమములు అన్నియు ఆఫీసు వేళలయందు యీ మునిసిపల్ ఆఫీసు నుండి తెలుసుకొనవచ్చును

బి వి నాయుడు,
కమీషనరు
2-2-1949

## వేలము నోటీసు

కాకినాడ జిల్లా బోర్డు ఆఫీసు

తూర్పు గోదావరి జిల్లా బోర్డు యాజమాన్యములో వున్న పత్రములు వగైరాల తాలూకు భూములు కౌలు పాటకు 1-4-49 తేదీ లగాయతు 31-3-1954-వ తేదీ ఆఖరుకు అయిదు సంవత్సరములకు పొడిగింపు నిమిత్తము 2-3-1949 వ తేదీ లగాయతు వేలము చేయబడును

భూముల వివరములు, వేలపు పాట మరతులు వేలముపాట ఏయే తేదీలను ఎప్పుడు చెప్పబడునది, కాకినాడ జిల్లా బోర్డు ఆఫీసులో ఆఫీసు ఉన్నరోజులలో అడిగి తెలుసుకొనవచ్చును 1949-వ సంవత్సరము ఫిబ్రవరి నెల తాలూకు తూర్పుగోదావరి జిల్లా 7 జిల్లా సప్లిమెంటులో భూముల వివరములు, పాటపాడే నియమములు, వేలము తేదీలు వగైరాలతో సహా ప్రచురించబడును

(సం) జాస్తి రామకోటయ్య,
ప్రత్యేక అధికారి తరపున
5-2-49

## నోటీసు

గుంటూరు జిల్లా "దంపుడు రైస్ మిల్లు యజమానుల సంఘం" మహాసభ, ఈ నెల 17-వ తేది గురువారము రోజున, నిడుబ్రోలులో, రంగయ్యగారి మిల్లులో జరుగును సభ్యులెల్లరు హాజరు కాగలందులకు కోరుచున్నాను

(సం) పాతూరి వేంకటేశ్వర్లు,
కార్యదర్శి, నిడుబ్రోలు
5-2-49

## టెండరు నోటీసు

ఈ క్రింద నుదహరించిన ఐదు పనులకు గుంటూరు హైవేసు డివిజనల్ ఇంజనీరు ఆఫీసులో 15-2-49 తేది సోమవారము సాయంత్రము 3-30 గంటలవరకు సీల్డు టెండర్లు తీసుకొనబడును

(1) మదరాసునుండి కలకత్తా పోవు రోడ్డునకు గుంటూరు బెజవాడ మధ్య యీ క్రింది మైళ్లలో నిమెంటు కాంక్రీటు వేయుట —

(a) మైలు 247/0 నుండి 247/4 మరియు 250/2 నుండి 254/0 — (ఎస్టిమేటు రు 2,50,000) (ఎరనెస్టు డిపాజిట్ రు 6,200)

(b) మైలు 254/0 నుండి 258/0 — (ఎస్టిమేటు రు 2,30,000) (ఎరనెస్టు డిపాజిట్ రు 5,750)

(c) మైలు 258/0 నుండి 262/0 — (ఎస్టిమేటు రు 2,40,000) (ఎరనెస్టు డిపాజిట్ రు 6,000)

(d) మైలు 252/0 నుండి 257/0 — (ఎస్టిమేటు రు 3,20,000) (ఎరనెస్టు డిపాజిట్ రు 8,000)

(2) గుంటూరు మునిసిపలు పరిహద్దులలో గుంటూరు - అమరావతి రోడ్డునకు మైలు 0/0 నుండి 0/4 వరకు మరియు 0/6 నుండి 1/0 వరకు సిమెంటు కాంక్రీటు వేయుట (ఎస్టిమేటు రు 97,700) (ఎరనెస్టు డిపాజిట్) రు 2,445)

2 కాంట్రాక్టు కాగితములు పట్టు ఒక్కొక్కటి అమ్మకపుపన్నుతో సహా రు 10-2-6 చెల్లించిన 7-2-49 తేదినుంచి ఇవ్వబడును ఈ ఖరీదు వాపసు యివ్వబడదు

3 ఎరనెస్టు డిపాజిట్ గవర్నమెంటు సెక్యూరిటీలో "రెవిన్యూ డిపాజిట్లు" అనగా క్రింద జమకట్టి అందుకు దాఖాలాగా చూపాలి టెండరుకు తప్పని సరిగ జతపరచవలెను

4 టెండరు కాగితములకు తదితర వివరములకు యీ క్రింది చిరునామాకు వ్రాయవలెను

డివిజనల్ యింజనీరు (హైవేస్) గుంటూరు

## మీ అదృష్టములో ఏమి వ్రాయబడినది?

మీకు ఒక సంవత్సరములో జరుగబోవు శుభాశుభములను తెలియ కోరినచో నేడే ఒక కార్డులో మీ పేరు సూచనతో, ఒక పుష్పము పేరు వ్రాసి పంపండి మేము జ్యోతిశ్శాస్త్రరీత్యా మీకు గలుగు లాభనష్టములను, ఏ వ్యాపారము చేసిన లాభం పొందచ్చు, యేవిధముగా సంపదగలుగును, ఉద్యోగము ఎప్పుడు దొరకును, మీ నౌకరీ అభివృద్ధి, దాంపత్యసౌఖ్యము, ఆరోగ్యము, వ్యాధి, దూరప్రయాణములు, కోర్టువ్యాజ్యములు, లేక పరీక్షలయందు విజయము, వివాహము, భూమి, లేక ఆస్తిపలనగుగు సౌఖ్యమును, కొత్తస్నేహము మీ కార్డు చేరినవెంటనే మాసఫలము ఫలితము సంవత్సరఫలితము రు 1-4-0 కు V P ద్వారా పంపగలము పోస్టేజి ఖర్చులు వేరు దురదృష్టమును అదృష్టంతముగ మార్చుకొనుటకు సలహాలు వ్రాసి పంపగలము ఇందులోనుగ రాబోవు కష్టములనుండి తప్పించుకొనవచ్చును ఒకమారు పరీక్షించినచో తెలియును మీ జాతక ఫలములను తప్పని నిరూపించిన మీరు పంపిన రూపాయలు వాపసు చేయబడును

SHRI SWAMI SAT NARAIN JOTISH ASHRAM,
(S M M) JULLUNDUR CITY

Edited, Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St, G T Madras

# హైదరాబాద్‌లో ప్రధానపరిశ్రమలను ప్రభుత్వం స్వాధీనం చేసుకునే సూచన

## కార్మికసమస్య పరిశీలనకు ప్రత్యేక కమిటీ

హైదరాబాద్, ఫిబ్రవరి 7 హైదరాబాద్‌లో పరిశ్రమల నిర్వహణాన్ని పరిశీలించుటకై నియమింపబడిన ప్రత్యేకోద్యోగి కె వి వాడియా త్వరలో ఆదిమయమై ప్రభుత్వమునకొక నివేదికను సమర్పింపనున్నాడు హైదరాబాద్‌లో గనులందరలసినఅంశం ఒకటిఉన్నది అక్కడి సంస్థాన ప్రభుత్వం అనేక పరిశ్రమలను, తానే నెలకొల్పి వాటిని కొందరు వ్యక్తులకూ, సొంత కంపెనీలకూ ఇచ్చి నిర్వహణ చేయిస్తున్నది ఈ వ్యక్తులు, కంపెనీలు ఈ పరిశ్రమల్లో పెట్టినపెట్టుబడి దాదాపు పూజ్యమే అయినప్పటికీ, లాభాలూ మాత్రం ఎక్కువ భాగాన్నే తీసుకుంటున్నారు అంతేకాక ప్రభుత్వం ఒక 'పారిశ్రామిక నిధి'ని నెలకొల్పి అనేక పరిశ్రమలకు ధనం మదుపుపెట్టటం, పెట్టుబడి పెట్టటం మొదలైన పనులను చేస్తోంది ఈ నిధిసంతోషములనూ ప్రత్యేకోద్యోగి నివేదిక విరించగలదు

ఇంతవరకూ ఒక కంపెనీ నిర్వహణం కిందనున్న పింగ్‌పేడిబ్బొనులను సంస్థాన ప్రభుత్వం తమస్వాధీనే తన ఆధ్వర్యం కిందకు తీసుకున్నది బోధన్‌లోని నిజాం పంచదార ఫ్యాక్టరీ, సిర్పూర్‌లోని కాగితపు మిల్లు, సిరిసిల్లాలోని రేయన్ ఫ్యాక్టరీ లను కూడా స్వాధీనం చేసుకునే విషయాన్ని ప్రభుత్వం ఆలోచిస్తున్నది

### కార్మిక-యజమాని సమస్య

కార్మికులకూ, యజమానులకూ గల కష్టసుఖములనుపరిశీలించుటకుగాను సంస్థాన ప్రభుత్వం ఒక ప్రత్యేకకమిటీని నియమించినదని సైనికప్రభుత్వంలో పబ్లిక్ వర్క్స్ కార్మిక శాఖాసభ్యుడు నవాబ్ జైన్ యార్ జంగ్ నేడు బొల్లారంలో కార్మిక సహాయనిధి సలహాసంఘములో ప్రసంగించుచూ చెప్పెను హైదరాబాద్‌లో కార్మికులు, యజమానులు పరస్పరం సహకరించి మిగిలిన దేశమునకంటెటి ఆదర్శప్రాయులు కాగలరని ఆయన ఆశించెను దేశావసరములకొరకై ఉత్పత్తిని పెంచి శీఘ్రగమనమతో పాగించవలెనన్న ఈ సహకార మత్యవసరమని ఆయన హెచ్చరించెను

### ప్రపంచబ్యాంకు ప్రతినిధి పర్యటన

భారత పారిశ్రామికాభివృద్ధికై ధనసహాయము చేయుటకుగాను ముందిచ్చిన పరిశ్రమను పరిశీలించుటకై ప్రపంచ బ్యాంకు ప్రతినిధివర్గం దేశమంతటా 6 వారములపాటు పర్యటన సాగిస్తున్నది ప్రతినిధులలో ఒకడయిన బీచ్‌క్రాఫ్ట్ ఫిబ్రవరి 22 వ తేదీన హైదరాబాద్ గానున్నాడు ఆయన హైదరాబాద్ నగరంలో రెండు రోజులు ఉండునని తెలుస్తున్నది

### పారిశ్రామిక పెట్టుబడులు

పారిశ్రామిక, వాణిజ్యసంస్థలలో పెట్టుబడులను ఎంతవరకు అనుమతించరచ్చును అన్న విషయమై సంస్థాన ప్రభుత్వమునకు సలహా విచ్చుటకుగాను ఆర్థికశాఖా కార్యదర్శి ఎల్ ఎన్ గుప్తా అధ్యక్షతన ఒక సలహాసంఘం త్వరలో నెలకొల్పబడును వాణిజ్యమండలులు, ఇతర అనధికార సంస్థల ప్రతినిధులు కూడ సలహాసంఘములో చేర్చుకోబడెదరు ప్రభుత్వ అనుమతిలేకుండా పెట్టుబడి పెట్టదగు మొత్తం లక్షరూపాయలకు మించకూడదని ఇది వరకుఉన్న నియమం సమస్య సడలించబడి, ప్రభుత్వానుమతి అవసరంలేని గరిష్ఠ మొత్తం రు లక్షలకు పెంచబడినది అంతకు పైన ఉండే పెట్టుబడులన్నిటికీ ప్రభుత్వపు ఆమోదం అవసరం ఈ విషయమై సలహాసంఘం సలహా విగలదు

### ఇనుపకార్మికుల సమ్మె నోటీసు

హైదరాబాద్, ఫిబ్రవరి 7 హైదరాబాద్ ఇనుము, ఉక్కు కార్మికుల సంఘం నిన్న సమావేశమై తాము పనిచేసే వివిధ సంస్థల యజమానులకు, తమ కోర్కెలను ఫిబ్రవరి 25 నాటికి తీర్చకపోతే సమ్మె చేసెదమని నోటీసుఇచ్చుటకు తీర్మానించినది సమ్మె నిర్వాహకసంఘము నొకదానిని ఏర్పరచు అధికారమును తమ ప్రధాన కార్యదర్శికిఇస్తూ కార్మికసంఘం తీర్మానించినది (యు ప్రె)

### పాకిస్తాన్ హైకమిషనరుకు నిజాంప్రతినిధి ఇచ్చినడబ్బు

హైదరాబాద్ తరపున ఐక్యరాజ్యసమితిలో ఇండియాపై ఫిర్యాదు చేయుటకు వెళ్ళిన రాయబార వర్గ నాయకుడు నవాబ్ మొయిన్ నవాజ్ జంగ్, లండన్ బ్యాంకులో హైదరాబాద్ ప్రభుత్వానికి ఉన్న డబ్బులో దాదాపు కోటిన్నర రూపాయలను బ్రిటన్‌లో పాకిస్తాన్ హైకమిషనర్ గా ఉన్న రహిమతుల్లా పేర అక్రమముగా బదిలీ చేసెను అందులకై నవాబ్ జంగ్ మీద పెట్టబడిన కేసు దర్యాప్తు జరుగుతున్నదని ఇక్కడ వక్కంగా తెలుస్తున్నది, అధికారమైన ఎవరాలన్నీ లండన్‌లో భారత హైకమిషనర్ కృష్ణమాచారికు అందించబడుతున్నవి కిందటి భారత ప్రభుత్వ న్యాయవాది మహాత్మా హైదరాబాద్‌లో ఉండి వెళ్లిన ఇరువురు కేసుకు సంబంధించిన వివరములన్నిటినీ సేకరించెనని, వాటిని లండన్ పంపుననీ భావించబడుతున్నది (స్వ ని)

### నిజాం సొంత ఆస్తిని ప్రభుత్వ స్వాధీనం చేసినందుకు ప్రశంస

హైదరాబాద్, ఫిబ్రవరి 7 నిజాం తన సొంత భూములను (సరఫ్-ఇ-ఖాస్) ప్రభుత్వ నిర్వహణకుగాను ఒప్పగిస్తూ ఖరీదుచేసిన ఫర్మానాను పారిక అభ్యుదయ కాయపలంతా ప్రశంసించిరి

బూర్గుల రామకృష్ణరావుగారి నివాసముగా ప్రశంసించిరి "సరఫ్-ఇ-ఖాస్ ప్రాంతాల్లో ప్రజలకు ఎంతో కాలం నుంచీ ఉన్న కష్టాలను ఈ ఫర్మానా తొలగించగలదు తమ మార్పు వచ్చునట్లు చేసినందుకు వారు మిలిటరీ గవర్నరుకు కృతజ్ఞులై ఉండవలెను నిజాం చర్యను భాగీదార్లందరూ దృష్టాంతముగా తీసుకోగలరని ఆశిస్తున్నాను"

ఒక ప్రముఖ ముస్లింనాయకుడైన నవాబ్ మజార్ జంగ్ నిజాం చర్యను ప్రశంసించుచూ, నిజామును దీనికి ఒప్పించిన కీర్తి మిలిటరి గవర్నరుకు చెందుతుందని చెప్పెను (యు ప్రె)

### కాందిశీక పునరావాస సమస్య

#### సంస్థాన ప్రభుత్వ ప్రకటన

హైదరాబాదు, ఫిబ్రవరి 8 సంవత్సరంకిందట ఇండియాలోని పలుప్రాంతాల నుండి హైదరాబాదువచ్చిన 7 లక్షలమంది ముస్లిం కాందిశీకులలోను చాలవరకు తమ స్వస్థానాలకు వెళ్లిపోయినారని సంస్థాన ప్రభుత్వం నేడు నిన్న ఒక ప్రకటనచేసిరి ఈ కాందిశీకులలో దాదాపు 10 లేలమంది ప్రభుత్వంలోని రైల్వే, ఎక్సైజు, అటవీ, కస్టమ్సు, పోలీసు, మిలిటరీ శాఖలలో చేరిపోయినారనీ, ఇంకా కొన్ని వేలమంది వ్యవసాయం మొదలైన వృత్తులలో చేరినారనీ ఆప్రకటనలో తెలియజేయబడెను "కొంతమంది హైదరాబాదునగరంలోను, జిల్లాలలోను చిన్నచిన్న వ్యాపారాలు ప్రారంభించినారు పోలీసుచర్యకత్యాత హైదరాబాదులోని పరిస్థితులుప్రశాంతానికి వచ్చినప్పుడు, ఇండియాలోని వాస్తవ పరిస్థితులు వారికి తెలియజేయగా మిగిలిన 40 వేల మంది కాందిశీకులలో చాలమంది ఇండియాలోని తమ స్వస్థానాలకు వెళ్లిపోయిరి మిగిలిన వారు వెళ్లిదమన్నారు వీరలో మరి వీరి వారికి, దిక్కు లేని వారికి ఉచితంగా ప్రయాణం చేయుటకు సౌకర్యాలు కల్పింపబడినవి ప్రభుత్వ శిబిరాలలో నున్నంతకాలం అవసరమైనవారికి రేషన్లు యివ్వబడినవి హైదరాబాద్‌లోన, జిల్లాలలోను ఉన్న కాందిశీక శిబిరాలు, అవసరం లేకపోవుటచే, మూసివేయబడినవి" అని ఆప్రకటనలో తెలియజేయబడెను "కాందిశీకులలో పేరొక తరగతివారు సంస్థానంనుండి యూనియన్ ప్రాంతాలకు పోయిన హిందూ కాందిశీకులు వీరి సంఖ్య దాదాపు రు లక్షలు వీరు పోలాపూరు, పంఢార్‌పూర్, బార్సి, బీజపూర్, పూన, విజయవాడ, నాగపూర్, తూర్పు ఖాందేష్ మొదలైన ప్రాంతాలలో తలదాచుకొనిరి వీరిలో దాదాపు 10% మందికి ఆయా యూనియన్ రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా రేషన్ సౌకర్యాలు కల్పించినవి పోలీసు చర్య తర్వాత తిరిగి సంస్థానమునకు వచ్చుచున్నప్పుడు వీరికి ఉచితంగా ప్రయాణం చేయుటకుకూడ రాష్ట్రప్రభుత్వాలు కల్పించినవి సంస్థానం నుండి యూనియన్ ప్రాంతాలకు పోయిన కాందిశీకులలో చాలవరకు తిరిగి స్వస్థానాలకు వచ్చివేసిరి చాల కొద్ది కుటుంబాలు మాత్రమే యూనియన్ ప్రాంతాలలో నిలచిపోయిరి పోలీసుచర్య కాలంలోన, ఆ తర్వాత ప్రతిచర్యకాలంలోను వీదర్ నాందేడ్, గుల్బర్గా, ఉస్మానాబాద్ జిల్లాలకు పెద్దతాకిడి తగిలినది ఈజిల్లాలు రజాకార్ దౌర్జన్యాలకు అలవాలమైన ప్రాంతమనికూడ చెప్పబడినది ఈప్రాంతాలలోని ముస్లిం కుటుంబాలు దాదాపు 3000 హైదరాబాద్ నగరానికి, జిల్లాలలోని పెద్ద పట్టణాలకు తరలివచ్చిరి వీరికి ప్రభుత్వ కాందిశీక శిబిరాలలో రక్షణ యివ్వబడినది

గత సంవత్సరంలో అనేక కష్టాలకు గురి అయిన హిందువులకు, ముస్లింలకు జీవనోపాధి కల్పించు నుద్దేశ్యంతో తక్కువ ఋణములకింద 50 లక్షల రూపాయలు మంజూరు చేయబడినవి" అని ఆ ప్రకటనలో తెలియజేయబడెను

### నారాయణపురంలో స్త్రీ హత్య

#### కమ్యూనిస్టుల దురాగతం

ఖమ్మంపెట్టు, ఫిబ్రవరి 7 సాయుధ కమ్యూనిస్టులు కొందరు బోనకల్లు సమీప మునఉన్న నారాయణపురంలోని ఊటూరి అనంతరామయ్యగారి యింటిని మొన్న రాత్రి చుట్టుముట్టి ఆయన భూమారుడు కృష్ణమూర్తి (తాలూకా కాంగ్రెస్ కార్యాలయ కార్యదర్శి)ని రివాల్వరుతో కాల్చిరి ఆసమయాన తన సోదరుని రక్షించ వేడుకొనేనిమిత్తం అడ్డమువచ్చిన రాధమ్మనుకూడ కమ్యూనిస్టులు రివాల్వరుతో కాల్చిరి ఆమె అప్పటికప్పుడు మరణించెను కృష్ణమూర్తి ఖమ్మంపెట్టు ఆస్పత్రిలో చేర్చబడెను ఆతనిస్థితి ఆందోళనకరముగా నున్నది ఈ కమ్యూనిస్టు దళమునకు రావిళ్ల జానకిరామయ్య అను ప్రముఖ కమ్యూనిస్టు నాయకత్వం వహించినట్లు తెలియవచ్చినది (స్వ ని)

## ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి ఆవశ్యకత

సర్ ఎస్ వి రామమూర్తిగారి ఉపన్యాసము

సర్ శ్రీ వెంకటరామమూర్తి పంతులుగారు విశాఖపట్నం ఆంధ్రవైద్యకళాశాల రజతోత్సవసందర్భంలో ఈ నెల 6 వ తేదీన ఉపన్యసించుచు, ఆంధ్రదేశంలో రజతోత్సవం జరుపుకోగలిగిన కొన్ని కళాశాలలో ఇదొక్కటేనని, ఇందుకు తమకు చాలా సంతోషమని, ఈ కళాశాలకు మూలదృష్టిగల రాజకీయవేత్త పానగల్లురాజా ఆంధ్రదేశమునకు చేసిన బహుమతి అనిరి

దేశంలో వైద్యవిద్య విస్తారముగ బోధింపబడి, డాక్టర్లు, హెల్త్‌విజిటర్లు, వర్సులు విశేషముగ తయారు కావలసిన అవసరము చాల కలదనిరి మన దేశములో పుట్టేవారిలో సగంమంది 10 వ ఏడయినా కాకుండానే చనిపోవుచుండిరనీ, సగం మంది తల్లులు 16 వ ఏడు కాకముందే చనిపోవుచుండిరనీ, దేశములో వున్న డాక్టర్లు కావలసినవారిలో 5 వ వంతన్నా లేరనీ, మంత్రసానుల సంఖ్య కావలసిన వారిలో 20 వ వంతైనా లేదనీ, కువజేశములో సరాసరి జీవితము 26 ఏండ్లనీ, యూరప్, అమెరికా, ఆస్ట్రేలియా, లలో 60 అనీ, జపానులో 40 అనీ ఇవి తెలిస్తే మనపెంట్ల ఆరోగ్యతీలో ఉంటిమో తెలియునని అనిరి

భారతదేశ జనాభా ఇదే లీ సంవత్సరాలలో ఏడాదికి నూటికి ఒకటి చొప్పున మాత్రమే పెరిగినది దేశము ఆర్థికముగ పరిగా అభివృద్ధి చెందలేదనుటకు, రాజకీయ ఆర్థిక స్థితిగతులు మెరుగయిననందుకు ఇది నిదర్శనము ఈ దేశములో జనాభా అధికమని భయపడవలసిన అవసరములేదు వినియోగమునకురాని సంపద అపారముగ నున్నది ఆ సంపద అంతయు వినియోగమునకు వచ్చినచో మన దేశము ఇప్పటి జనాభాకు రెట్టింపు జనాభానైనను తేలికగా పోషింపగలదు

మిగుల పారవంతము, అధిక వర్షపాతము కల విస్తారమైన ప్రాంతము ఈ పట్నము నానుకొని వున్నది. కాని అచ్చట మలేరియా అధికమగుటచే జనాభా బహు తక్కువ 20,000 చదరపు మైళ్ల ఈ ఏజెన్సీ ప్రాంతము మలేరియా నుండి విముక్తమయినచో లక్షలాది ప్రజలకు లాభవంతమైన జీవిక లభించును భారత, ఆంధ్రదాక్టర్లు ఈ మలేరియాను తొలగించుటకు పూనుకోవలెను దేశాభివృద్ధివృష్ట్యానే కాక, ఆత్మగౌరవము దృష్ట్యా కూడా వీరిందుకు పూనుకొనుట అగత్యము ఇప్పటి ఒరిస్సాలోగల 40 వేల చదరపుమైళ్ళ ప్రదేశము వృద్ధి పొందినచో భారతదేశమున ఆహారకొరత అనేది వుండదు మన దేశస్థులు కూలివాళ్లుగా పనిచేసుకొనుటకు పరాయిదేశాలకు పోయి, తాము నానా పాట్లు పడుతూ, తమ మాతృదేశమునకు ఇబ్బందులు కలిగించవలసిన అవసరముండదు అని రామమూర్తిపంతులుగారు ఉపన్యసించిరి

ఆంధ్రదేశ పూర్వ వైభవ విశిష్టతలను, ప్రస్తుత దుస్థితిని వివరించి, ఇప్పుడు ఆంధ్రపుత్రుడు డా॥ భోగరాజు పట్టాభి, నేతా రామయ్యపంతులుగారు రాష్ట్రపతి అయిరి కనుక, వారి నాయకత్వమున ఆంధ్రులు తిరిగి తమ స్థానమునుపొంది దేశ రాజకీయ, ఆర్థిక సాంఘిక జీవితములో సముచితపాత్ర వహింపగలరని ఆశించుచున్నామని కూడ రామమూర్తిపంతులుగారు భణిరి

మద్రాసు ఫిబ్రవరి 4— డాక్టర్ యోగాచార్య గోస్వామి (విదేశాల నుంచి మరలివచ్చారు) తన యోగశక్తి ప్రభావాన్ని ప్రదర్శించి శ్రీ రాజా గోపాలాచారిగారిని బొంబాయి గవర్నరును సింధ్ గవర్నరును సివిల్ సర్జన్లను వటువులు విద్యావంతులను ఆశ్చర్యపరికీకు లొనర్చి వున్నారు

చెమడు మూగ నత్తి వక్షవాతం ఉబ్బసం మూర్ఛ మున్నగు వ్యాధులను కుదర్చడంలో స్వామీజీ కడునిపుణుడు ఆయన ప్రజలను అనేక చిక్కులలోనుంచి ఉద్ధరించగలరు తెన్నరాజానిలో ఆయనవున్న 2½ నెలలో 1 000 మంది ఆయన చికిత్సవలన మేలుపొందినారు సమాధానానికై 1½ అణా తపాలా బిళ్ళతోసహా క్రాన్ హోటల్ 7 అంపరసన్ స్ట్రీట్ జి టి మద్రాసు వ్రాయండి సలహాచేయు వేళలు వగణ 9 నుంచి 11 గం సాయంకాలం 4 30 నుంచి 6 30 గంటలవరకు ఫోన్ 2049 హెడ్ ఆఫీసు మంజుశ్రీ ప్యాలెస్, నెల్లూరు (బి ఎన్ ఆర్)

## టెండరు నోటీసు

శ్రీకాకుళం మునిసిపాలిటి

ఈ మునిసిపాలిటీలో వున్న రోడ్లను 1949-50 సంవత్సరములో మరమత్తులు చేయుటకు 25-2-1949 తేది సాయంత్రము 4 గంటలవరకు సీలు వేసిన టెండర్లు మునిసిపల్ కమీషనరుగారిచే తీసుకొనబడును పనుల తాలూకు మొత్తము సుమారు రు 12,000/- టెండరు నోటీసు, టెండరు ఫారములు, కాంట్రాక్టు మరతులు, వగైరా వివరములకు వ్రాసి పొందవచ్చును

కె సత్యనారాయణ,
కమీషనరు
28-1-49

## ప్రకటన

మునిసిపల్ ఆఫీసు, శ్రీకాకుళం

శ్రీకాకుళం మునిసిపాలిటీ తాలూకు మార్కెట్లు, మార్కెటులోని కొడానులు కాగ్జ స్టాండ్లు, బస్సు స్టాండ్లు, కమేలాలు వగైరాలలో 1949-50 సంవత్సరముకు ఫీజులు వసూలు చేసుకొను హక్కులు 21-2-49 తేది సోమవారము పగలు 2 గంటలనుండి అనగా పైనయిదల దరిమిలా రోజులలోను మునిసిపల్ ఆఫీసులో బహిరంగముగా వేలము వేయబడునని యిందుమూలముగా తెలియపరచడమయినది వేలము మరతులు మునిసిపల్ ఆఫీసులో తెలిసికొనవచ్చును

(సం) కె సత్యనారాయణ,
కమీషనరు
1-2-49

## ముఖ్యమైన నోటీసు

తక్కువ లేదా నాన్-ప్రయారిటీ ట్రాఫిక్

ఎం అండ్ ఎస్ ఎం రైల్వేమీద

గుడ్సు బుకింగు స్టేషను లన్నిటినుండి, ఆయా స్టేషనుద్దు లభ్యమైన వాగనులబట్టి ఆదివారములయందు తక్కువ లేదా నాన్-ప్రయారిటీ ట్రాఫిక్, బుకింగు చేయుటకు ఏర్పాట్లు గావింపబడినవి ప్రజలు వారి బుకింగులకు రిజిస్టరు చేసికొనవలసినదిగా కోరబడుచున్నారు

(సం) ఎం సి శివశంకరన్,
రీజియనల్ కంట్రోలర్
ఆఫ్ రైల్వే ప్రయారిటీస్
మదరాసు
5-2-1949


ముదనకామేశ్వర వేష్యాం
ఇది మేహములు నిత్యాక్షత నిస్సత్తువ శుక్ల నష్టము అతిమూత్రము మొదలగువాటిని అందించి మంచి బలమును వీర్యపుష్టత్వమును కలిగించుటలో అద్భుతమైనది 3 దస్సీలు డబ్బాను 30 తులముల దస్సీ రు 2/ పోస్టేజి ప్రత్యేకము.
పి సి ఏ. అండ్ కంపెనీ
ఆయుర్వేదసమాజం, పెరిదేపి (నెల్లూరుజిల్లా)
క్రాంతి : 7 నీరు మెడకలిపిన మద్రాసు

ఓబ్బసము
నివారించును
శ్వాసహరినే వాడండి తప్పక
ఉబ్బసమునకు రోగి అర్ధరాత్రి లో నివారణ అని చెప్పడం శేషం మాయమాటలు ఉబ్బసము ఊపిరితిత్తుల వ్యాధులకు సరియైన చికిత్సగా పురోహిత్ శ్వాస-హరినే డాక్టర్లు వాడినారు మోయిగా నిద్రపట్టును సుఖంగా రోజువంచేయవచ్చు చక్కగా శ్వాసం అవుతుంది క్రమక్రమంగా ఆరోగ్యంచేకూరుతుంది ఊపిరితిత్తులు బలపడుతవి ఉబ్బసంతో బాధపడుతున్నవారు మరుసటి రోజు నుంచి కెమిస్టు లందరివద్ద 3 ఔన్సు సీసాలోరు 3/8 మరు 6/-లు 12 ఔన్సు సీసాలోరు 3/8 మరు 6/-లు 12/- లకు దొరకును లేదా దిగువవారికి వ్రాయండి
DR PUROHIT PHARMACY,
Kolhapur, S M C
మద్రాసు స్టాకిస్టులు పెనప్పదాసా & కంపెనీ
కెమిస్టులు నైనియప్పనాయకన్‌వీధి
పురోహిత్ స్వాసహరి
DR PUROHIT PHARMACY KOLHAPUR

WESTERN PLAYING CARD COMPANY INDIA
BOMBAY No. 4.

NEW CONSIGNMENT
All watches of high class swiss raftmanship and fitted with plastic band EACH GUARANTED-3 Years
No 1 Size 7½ aps
5 Jewels Chrome 32/ Rolled gold 40/
7 " Sup 35/ Rolled gold 45/
15 " 52/ Rolled gold 62/
No 2 Size 6½
5 Jewels Chrome 36/ Rolled gold 42/-
7 " Sup 38/ Rolled gold 48/
15 " 55/ Rolled gold 65/
No 3 Size 10½"
5 Jewels Chrome 24/ Rolled gold 30/-
7 Sup 48/ Rolled gold 60/-
15 " 70/ Rolled gold 85/-
No 4 Size 11½"
Chrome case 16/- with second 18/
Centre second 20/- Superior 32/
15 Jewel Chrome 30/ S perior 35/
ALARM TIME PIECE 16/
Superior 20/ Best 25/ Postage extra.
12½% d sco m on order for any 3 watches at a t me
H.DAVID&CO
POST BOX NO 11424 CALCUTTA

కుష్ఠు * బొల్లి
వగైరా మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు, గ్యారంటీచికిత్స క్యాటలాగుఉచితం
జి వి రెడ్డి, ప్రొప్రయిటరు వి రెడ్డి & కో (రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥గో॥జిల్లా

వెర్టుసిన్ అసలు ఇర్త్
50 సంవత్సరములుగా
కోరింత దగ్గు మరియు అన్ని యితర దగ్గులకు అత్యద్భుత నివారిణి
సోల్ ఏజంట్లు
ఇఫా లిమిటెడ్
బో బా 1041 బొంబాయి 1.